తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
31 అక్టోబర్ 2026
పేజీలు : 8

క్రీడా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ❍ సుల్తానాబాద్ లో అండర్ 17 వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ విజయ రమణారావు
- ❍ క్రీడాకారులకు అండగా రేవంతన్న సర్కార్ ❍ తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు రూ.8 కోట్లు మంజూరు
- ❍ సుల్తానాబాద్ కాలేజ్ గ్రౌండ్ ఆవరణలో త్వరలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు
- ❍ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్,అక్టోబర్ 30(జనంసాక్షి) : క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని క్రీడా రంగానికి అధిక నిధులు కేటాయిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 70 వ,ఎస్ జి ఎఫ్ కరీంనగర్ జిల్లా వాలీబాల్ అండర్ 17 బాలురు, బాలికల టోర్నమెంట్ సెలక్షన్స్ కార్యక్రమానికి ముఖ్యతిధిగా ప్రభుత్వ విప్ పెద్ద పల్లి,ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై, టా స్ వేసి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.ప్రారంభించిన అనంతరం క్రీడాకారుల ఆటలను తిలకించారు.ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు,చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో రూ.1.40 కోట్లతో నిర్మిస్తున్న హై స్కూల్ భవన తరగతి గదుల నిర్మాణాలను శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్లో సుల్తానాబాద్ పట్టణంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.జూన్ మాసంతం వరకు ఈ ప్రక్రియ పూర్తి అవుతుందని తెలిపారు. పట్టణంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థలకు విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాల కల్పనకు, అదనపు గదుల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగం అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నారని, ఇందులో భాగంగానే మెరుగైన విద్య ప్రమాణాలతో సకల సౌకర్యాలతో ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత ధన్నాయక్ దామోదర్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ ప్రధాన కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్,కుమార్ కిషోర్,సాయిరి మహేందర్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, తొర్రి కొండ ప్రభాకర్,గాదాసు మంజుల రవీందర్,పెద్దన్న, దూడం ప్రకాష్,వాలీబాల్ జిల్లా అధ్యక్షులు,పిడిలు,పిఈటిలు,పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నూతన పిఆర్‌జిటిఎ కార్యవర్గానికి కలెక్టర్ గరిమా అగ్రవాల్ శుభాకాంక్షలు

వేములవాడ(జనంసాక్షి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా ఏర్పడిన పిఆర్‌జిటిఎ జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పిఆర్‌జిటిఎ స్టేట్ ప్రెసిడెంట్ వేమిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ బాడీ ప్రెసిడెంట్‌గా శంకర్ బాబు, జనరల్ సెక్రటరీగా మనోహర్, వైస్ ప్రెసిడెంట్‌గా కవిత, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్లుగా తిరుమల, రమేష్, సెక్రటరీగా ఎల్లేష్ గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

తెలంగాణ రక్షణ సేన పార్టీ ఎల్లారెడ్డిపేట మండల నూతన కమిటీ ఎన్నిక

మండల అధ్యక్షుడిగా కదిరే భాస్కర్ గౌడ్

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 30, (జనంసాక్షి) : మహిళా మండల అధ్యక్షురాలు కులేరి మౌనిక, ముస్లి కమిటీ మండల అధ్యక్షుడిగా హాజీ బాబా, తెలంగాణ రక్షణ సేన పార్టీ ఎల్లారెడ్డిపేట మండల నూతన కమిటీని ఆ పార్టీ ఎల్లారెడ్డిపేట అధినేత కవిత శు క్రవారం ప్రకటించినట్లు సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ మజీద్ తెలిపారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా నియమించబడిన ఈ నూతన కార్యవర్గానికి మండలంలోని వివిధ స్థాయి నాయకులకు బాధ్యతలు అప్పగించినట్లు మజీద్ అన్నారు. పార్టీ అధినేత కవిత ప్రకటన మేరకు ఎల్లారెడ్డిపేట మండల కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి. మండల అధ్యక్షులుగా కదిరే భాస్కర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిగా కోడిముంజ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బొమ్మనవేని పరుశరాములు, మండల కోశాధికారిగా బైరి రాజేష్, మండల ప్రెస్ రిలేషన్ అధికారిగా మారేపు భూశంకర్, మండల స్పోక్ పర్సన్లుగా మహమ్మద్ మహబూబ్ అలీ, వంజారి ప్రతిభ, భూపతి,

వార్తా లోపలి పేజీలో

సిరికొండలో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురికి తీవ్ర గాయాలు

ట్రాక్టర్ యూటర్న్ తీసుకుంటుండగా అదుపుతప్పి గుంతలో పడిన ద్విచక్ర వాహనం

తలకు తీవ్ర గాయాలతో చిన్నారి పరిస్థితి విషమం.. ఘటనపై పోలీసుల దర్యాప్తు

సిరికొండ అక్టోబర్ 30 (జనం సాక్షి): సిరికొండ, అక్టోబర్ 30: నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలోని కేజీ దాన్ ఫంక్షన్ హాల్ సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురు తీవ్రంగా గాయపడగా, వారిలో ఓ చిన్నారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ గ్రామం నుంచి సిరికొండ వైపు వస్తున్న ద్విచక్ర వాహనం ముందు వెళ్తున్న ట్రాక్టర్ ఒకదాని వెనుక మరొకటి వెళ్తున్నాయి. ఈ క్రమంలో ముందున్న ట్రాక్టర్ డ్రైవర్ వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని గమనించకుండా యూటర్న్ తీసుకునేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది.

దీంతో ట్రాక్టర్‌ను గమనించిన ద్విచక్ర వాహనదారుడు ప్రమాదాన్ని తప్పించేందుకు బైక్‌ను అదుపు చేసే ప్రయత్నం చేశాడు. అయితే వేగాన్ని నియంత్రించలేక రోడ్డు పక్కనే ఉన్న గుంతలోకి ద్విచక్ర వాహనం దూసుకెళ్లింది. ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.

ముఖ్యంగా ద్విచక్ర వాహనంపై ఉన్న చిన్నారి తలకు తీవ్ర గాయం కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. మహిళ కాలికి గాయం కాగా, బైక్ నడుపుతున్న వ్యక్తికి ముఖంపై గాయాలైనట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు.

ప్రమాదానికి సంబంధించిన ట్రాక్టర్ మైపాల్ తండాకు చెందిన తిరుపతి అనే రైతుది అని స్థానికుల ద్వారా తెలిసింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ప్రమాదానికి అసలు కారణం ఏమిటి? ఎవరి నిర్లక్ష్యం వల్ల ఈ ఘటన చోటుచేసుకుంది? అనే విషయాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

పోలీస్ అమరుల త్యాగం అజరామరం: జిల్లా ఎస్పీ మహేష్,బి.గీతే

❍పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ❍ జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ

సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 30 (జనంసాక్షి) పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు నిర్వహించిన ఈర్యాలీలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే,పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూశాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ అజరామరమని, వారి సేవలను భావితరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత అన్నారు.వారి త్యాగాల ఫలితంగానే నేడు సమాజంలో ప్రశాంత వాతావరణం నెలకొందని తెలిపారు.ప్రజల భద్రత, సంక్షేమం కోసం విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నా మని, ఈ సంవత్సరం కూడా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారకార్థం రక్తదాన శిబిరం, 2కె రన్, వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిల్మ్ పోటీలు, ఓపెన్ హౌస్ వంటి కార్యక్రమాలను నిర్వహిం చినట్లు తెలిపారు.పోలీస్ అమరవీరుల త్యాగాలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజం లో బాధ్యతాయుతంగా మెలగాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ లు, సిఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తం అందించండి ప్రాణదాతలు కండి

- మరో ముగ్గురికి ప్రాణాలు పోయండి

- రక్తదాన శిబిరంలో పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి

సుల్తానాబాద్,అక్టోబర్ 30(జనంసాక్షి) :
ప్రాణదాత లుగా వచ్చి మరో ముగ్గురికి రక్తాన్ని అందించి వారి ప్రాణాలను కాపాడాలని పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి అన్నారు.శుక్రవారం సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎస్వీఆర్ గార్డెన్ లో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిపి రామ్ రెడ్డి, ఏసీబీ గజ్జి కృష్ణ లు మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందించేందుకు ముందుకు వచ్చి రక్తాన్ని అందిస్తే తిరిగి మూడు నెలల్లోనే రక్తం చేకూరుతుందని ప్రతి మనిషిలో ఐదు లీటర్ల రక్తం ఉంటుందని రక్తదాన శిబిరాల లో 250 ఎం ఎల్ నుండి 300 ఎంఎల్ వరకు రక్తాన్ని స్వీకరించి ఆపదలో ఉన్నవారికి అందిస్తారని అన్నారు.రక్తాన్ని ఇవ్వడం ద్వారా ఎలాంటి రుగ్మతలు దరిచేరవన్నారు.రానున్న రోజుల్లో సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో దాదాపు 1000 మంది రక్తదాతలుగా సహకరించేలా సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు కృషి చేయాలని సూచించారు. అనంతరం సర్కిల్ పరిధిలోని సీఐ పొన్నమనేని రంజిత్ రావు తో పాటు ఎస్సైలు చంద్రకుమార్,మధుకర్,సుధాకర్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు,లయన్స్ క్లబ్ సభ్యులు పోలీస్ సిబ్బంది తో పాటు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

నిత్య సంకల్పుడు మన కందునూరి కుమార్.నిరంతర పర్యవేక్షణ!!

- వార్డు అభివృద్దే లక్ష్యం- వార్డులో ఏ సమస్య ఉన్న

- క్షణంలో పరిష్కారం - కందునూరి కుమార్ ఆదర్శ భావం

సుల్తానాబాద్,అక్టోబర్ 30(జనంసాక్షి) :
ఆ వార్డులో సమస్య ఉందంటే, కందునూరి కుమార్ వెంటనే ప్రత్యక్షం అవుతాడు.మూడవ వార్డులో నిరంతర పర్యవేక్షణతో పాటు, ప్రజల బాగోగులు తెలుసుకుంటూ,ఆపద ఉన్నదంటే నేనున్నానంటూ భరోసా ఇస్తున్న గొప్ప మనసున్న నేత. మూడవ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు,కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు కందునూరి కుమార్.తన సతీమణి కౌన్సిలర్ గా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ వార్డు ప్రజలతో నిత్యం మమేకం, సమస్య ఎంతటిదైనా క్షణంలో పరిష్కారం చేసే మార్గం ఆలోచించి ముందుకు వెళ్తున్నారు. ప్రతినిత్యం వార్డులో జరుగుతున్న ప్రతి సమస్యకు వెన్నంటి ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటున్న మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ ఆదర్శంగా నిలుస్తున్నారు.

త్రాగు నీటి లీకేజీలకు శాశ్వత పరిష్కారం

- మున్సిపల్ కమిషనర్ టి,రమేష్

సుల్తానాబాద్,అక్టోబర్ 30(జనంసాక్షి) :
మున్సిపల్ పరిధిలో మంచినీటి సరఫరాలో పైపులైన్,లీకేజీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శాశ్వత పరిష్కారం చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి రమేష్ స్పష్టం చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ రహదారి ప్రక్కన ఉన్న ప్రధాన పైప్లైన్ తెలంగాణ చౌరస్తాలో రెండు చోట్ల, పూసాల రోడ్డు సమీపాన మరోచోట లీకేజీ ఏర్పడి త్రాగునీరు వృధాగా పోతుండడం తో దానిని గుర్తించి లీకేజీ లు లేకుండా పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. రోడ్డుపై భారీ వాహనాలు వెళ్లడంతో అధిక లోడు పడి పైప్ లైన్ పగుళ్లు ఏర్పడుతున్నాయని తద్వారా నీరు లీకేజీ అవుతుందని, జెసిబి సహాయంతో రోడ్డును ఓపెన్ చేసి లీకేజీ లు గుర్తించి వాటిని సరి చేసి భవిష్యత్తులో లీకేజీ లు లేకుండా పక్కద్బందీగా మరమ్మత్తులు చేపడుతున్నామని తెలిపారు.ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

యాసంగి పంట ఆరుతడి పంటలు వేయాలి మద్దతు ధర ఇప్పిస్తా

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు

- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సుల్తానాబాద్,అక్టోబర్ 30(జనంసాక్షి) :
యాసంగి పంట రైతులు,ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు.శుక్రవారం చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని చిన్న బొంకూర్ పెర్కపల్లి రెబ్బలుదేవ్ పల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సమావేశాలలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావంతో వర్షాభావం లేక రైతులకు సాగునీరు త్రాగునీరు ఇబ్బంది అయ్యే ప్రమాదం ఉందని, ముందు చూపుగా రైతులు మొక్కజొన్న పెసర కందులు ఇతర ఆరుతడి పంటలు వేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వారి ధాన్యానికి ఎక్కువ డిమాండ్ ఉందని,తద్వారా రైతులు ధాన్యాన్ని లాభం ఎక్కువ వస్తే ఎక్కడైనా విక్రయించవచ్చని, రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, రైతాంగం నష్టపోకుండా చివరి పంట తడికి ఒక గుంట ఎండిపోకుండా చర్యలు తీసుకొని, ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగునీరు ఇప్పించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ఏదైనా చేస్తానని విజయ రమణారావు స్పష్టం చేశారు. రైతులకు కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించామని, తెలిపారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ కరువు తెస్తుందని ప్రజలను మభ్యపెట్టే పనిలో ఉన్నారని, ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు ప్రజలు నమ్మవద్దని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అన్ని చర్యలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు.గింజ కటింగ్ లేకుండా కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ముందుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావుకు చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ గౌరవల్లి మురళీధర్ రావు సీఈవో వళ్లకొండ రమేష్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు అబ్బోజు కవిత బ్రహ్మచారి, మియాపూర్ సర్పంచ్,మేకల పోచాలు యాదవ్,మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు,సింగిల్ విండో చైర్మన్లు గౌరవెల్లి మురళీధర్ రావు,చిలుక సతీష్,ఏరుకొండ రమేష్,తోపాటు సింగిల్ విండో డైరెక్టర్లు,సంఘపరిధిలోని రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కనుకుల (రామునపల్లి) గ్రామంలో కొల్లూరి పోచాలు సంవత్సరిక వేడుక

- నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష

సుల్తానాబాద్,అక్టోబర్ 30(జనంసాక్షి) :
మండలం లోని కనుకుల (రామునపల్లి) గ్రామానికి చెందిన కొల్లూరి పోచాలు సంవత్సరిక కార్యక్రమం శుక్రవారం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా,ఈ సందర్భంగా దాసరి ఉష ప్రత్యేకంగా విచ్చేసి,కొల్లూరి పోచాలు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఆంధ్ర వరద బాధితులకు సత్యం పవర్ సిస్టమ్స్ చేయూత

- విద్యుత్ మరమ్మతుల కోసం కార్మికులు, యంత్రాలతో రంగంలోకి

- ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం

- సత్యం పవర్ సిస్టమ్స్ చైర్మన్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

సుల్తానాబాద్,అక్టోబర్ 30(జనంసాక్షి) :
ఇటీవల ఆంధ్రప్రదేశ్లో సంభవించిన వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు సత్యం పవర్ సిస్టమ్స్ సంస్థ ముందుకు వచ్చింది.ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలనే సంకల్పంతో సంస్థ చైర్మన్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ సూపరింటెండెంట్ అధికారి (ఎస్ఈ) విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.తెలంగాణలోని కరీంనగర్ నుంచి అవసరమైన విద్యుత్ మరమ్మతుల పనులు చేపట్టేందుకు నైపుణ్యం కలిగిన కార్మికులతో పాటు, అవసరమైన యంత్రాలు, పరికరాలను సమకూర్చి ఆంధ్రప్రదేశ్కు బృందాన్ని పంపించారు. వరదల కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించి బాధిత ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ చర్య చేపట్టారు.ఆపద సమయంలో మానవతా దృక్పథంతో స్పందించి, వరద బాధిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణకు సత్యం పవర్ సిస్టమ్స్ అందిస్తున్న సహకారంపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డీఈలు,ఏడీలు,ఏఈలు,విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు,కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన పార్టీ ఎల్లారెడ్డిపేట మండల నూతన కమిటీ ఎన్నిక

మండల అధ్యక్షుడిగా కదిరే భాస్కర్ గౌడ్

మండల జాయింట్ సెక్రటరీలగా సయ్యద్ లాల్ మహమ్మద్, బైరి సంధ్య, ఓర్సు అశోక్, బాయికాడి అంజనేయులు. మండల మహిళ అధ్యక్షురాలిగా కుల్లేరి మౌనిక, మండల ప్రధాన కార్యదర్శిగా షేక్ షబానా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా షేక్ షబానా, ఆర్గనైజింగ్, కార్యదర్శిగా లక్ష్మి, మండల ప్రెస్ రిలేషన్ అధికారిగా కుల్లేరి దీప్తి కుమార్, మండల జాయింట్ సెక్రటరీలుగా పుష్పలత, లాస్య, మహేశ్వరి, రజిత, మండల స్పోక్ పర్సన్ అమూల్య, కమిటి మెంబర్లుగా కవిత, సంగీత, లావణ్యలను ఎన్నుకున్నారు. అలాగే ఎల్లారెడ్డిపేట మండల ముస్లీం మైనార్టీ వింగ్ కమిటి మండల అధ్యక్షుడిగా సయ్యద్ హాజమీబాబా, మండల ప్రధానకార్యదర్శిగా మహమ్మద్ షాదుల్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా షేక్ పున్ను, మండల ప్రెస్ రిలేషన్స్ అధికారిగా సయ్యద్ షరీఫ్, మండల కోశాధికారిగా షేక్ బషీర్, మండల సంయుక్తకార్యదర్శిలుగా మహమ్మద్ ఇబ్రహీం, షేక్ సమీర్, షేక్ గౌస్, సయ్యద్ మహ్వీన్, మండల అధికారి ప్రతినిధి షేక్ మౌలానా, షహేనా అజ్మీ, మండల కమీటి సభ్యులు రేష్మ అంజుమ్, సమీనా బేగం, మహమ్మద్ అంకుస్, సయ్యద్ సాబీర్, మహమ్మద్ తహేర్, షేక్ జహంగీర్, మహమ్మద్ మహబూబ్, అబ్దుల్ రహీమ్, సయ్యద్ షాదాబ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పార్టీ అధినేత కవిత తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఎల్లారెడ్డిపేట మండలంలో తెలంగాణ రక్షణ సేవ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామని, ప్రజల సమస్యల పరిష్కారదం కోసం నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన టిఆర్ఎస్ అధినేత కవితక్కకు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మజీద్కు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన మండల నాయకులకు, పార్టీ శ్రేణులు, అభిమానులు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం మానుకోండి

టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్

బోధన్, అక్టోబర్ 30 (జనంసాక్షి) : ఆరుతడి పంటలు వేయాలని ప్రభుత్వం సూచిస్తుందని అయితే నీటి లభ్యతను బట్టి రైతులు వరి పంటను సాగు చేసుకోవాలని కాగా కొంతమంది ప్రభుత్వం పై బురదజల్లే విధంగా వరి వేస్తే జంపర్లు కట్ చేస్తారని అనడం సమంజసం కాదని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ స్పష్టం చేశారు. శుక్రవారం బోధన్ మండలం ఆమ్దాపూర్ సహకార సంఘం చైర్మన్ గా సూరె రవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ఆదేశాలతో సహకార సంఘాల నూతన కమిటీలను భర్తీ చేయడం జరిగింది జరిగిందని అందులో భాగంగా బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి నియోజకవర్గంలోని అన్ని సహకార సంఘం చైర్మన్ లను నియమించడం జరిగిందన్నారు. ప్రస్తుత ఎల్. నినో ప్రభావంతో నీటి ఎద్దడి అధికంగా ఏర్పడే ప్రమాదం ఉందని అందువల్ల రైతులు ఆరుతడి పంటలు వేసుకుంటే లాభసాటిగా ఉంటుందన్నారు. అయితే కొంతమంది వారి పంట వేస్తే విద్యుత్ జంపర్లను తొలగిస్తారని ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. నీటి లభ్యతను బట్టి రైతులు తమ పంట పొలాలలో వరి సాగును చేసుకోవచ్చునీ, ప్రభుత్వం విద్యుత్ సరఫరా విషయంలో నిర్ణీత సమయాన్ని అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సహకార సంఘమును అభివృద్ధి బాటలో పైనుంచే విధంగా రైతులు పాలకవర్గ సమిష్టి కృషితో నూతన చైర్మన్ సూరె రవి ముందుకు సాగాలని టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు, సహకార సంఘం కార్యదర్శి రాజేశ్వర్, మాజీ చైర్మన్ పాషా, సహకార సంఘం డైరెక్టర్లు, ఆమ్దాపూర్ సర్పంచ్ పోరెడ్డి గంగాధర్, ఊట్పల్లి సర్పంచ్ బోయి ప్రశాంతి తిరుమలేష్, రాజీవ్ నగర్ తాండ సర్పంచ్ లక్ష్మీ బాయి నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లెన్న, సాలూర మండల పార్టీ అధ్యక్షులు మందర్న రవి, బోధన్ సహకార సంఘం చైర్మన్ కోట పోత రెడ్డి, జాడి సహకార సంఘం చైర్మన్ ఎం ఎం సుందర్ రాజ్, సహకార సంఘం పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

సమీకృత సేంద్రియ సాగు విధానం భేష్

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఎడపల్లి, అక్టోబర్ 30 (జనంసాక్షి) : ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటి వినియోగంతో అధిక దిగుబడులు సాధించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు, సేంద్రియ వ్యవసాయం, సమీకృత పంటల సాగు విధానాలను అవలంభించడం ద్వారా నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు రైతులు ఆర్థికంగా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని హితవు పలికారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆర్మీ మాజీ ఉద్యోగి సీహెచ్.నవీన్ కుమార్ 'జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్' పేరిట నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్రంలో అమలు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, సమీకృత పంటల సాగు విధానాలను స్వయంగా పరిశీలించి, ఆదర్శ రైతు నవీన్ కుమార్ చేస్తున్న వినూత్న ప్రయోగాలను, కృషిని అభినందించారు. క్షేత్రంలో ఆకు కూరలు, వివిధ రకాల కూరగాయలు, పూల తోటలు, పండ్ల మొక్కలు, గానుగ, ఆయిల్‌పామ్, అరటి, కొబ్బరి సాగుతో పాటు చేపల పెంపకం, నాటుకోళ్ల పెంపకం వంటి విభిన్న వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్మీలో దేశానికి సేవలందించిన అనంతరం వ్యవసాయ రంగంలోకి అడుగుపెట్టి, ఆధునిక సాంకేతికతను సేంద్రియ వ్యవసాయంతో సమన్వయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న నవీన్ కుమార్‌ను ఇతర రైతులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత ఎల్‌నినో ప్రభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీపై శెనగ, మినుములు వంటి పప్పు దినుసు పంటల సాగుకు అవసరమైన విత్తనాలను రాయితీపై అందిస్తున్నామని అన్నారు. ఈ తరహా వ్యవసాయ పద్ధతులపై ఇతర రైతులకు కూడా అవగాహన కల్పించేందుకు వారిని ఇక్కడికి క్షేత్ర సందర్శనకు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. నవీన్ కుమార్, అతని కుటుంబ సభ్యులు వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకుంటూ, ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రియ వ్యవసాయంపై తోటి అన్నదాతల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. తక్కువ నీటి వినియోగం, సేంద్రియ సాగు, సమీకృత వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణపై రైతులకు ఆదర్శంగా నిలిచేలా జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్ క్షేత్రం ఉందని, జిల్లాలో ఇప్పటివరకు తాను జరిపిన క్షేత్ర సందర్శనల్లో ఇది తనకు ఎంతో సంతృప్తి కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, తహసీల్దార్ దత్తాద్రి, మండల వ్యవసాయశాఖ అధికారి సిద్ధిరామేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

మినార్ పల్లి సహకార సంఘం చైర్మన్‌గా వామన రత్నకుమారి ప్రమాణ స్వీకారం

బోధన్, అక్టోబర్ 30 (జనంసాక్షి) : బోధన్ మండలం మినార్ పల్లి సహకార సంఘం చైర్మన్ గా వామన రత్నకుమారి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు, టి పి సి సి డెలిగేట్ గంగా శంకర్ సమక్షంలో నూతనంగా ఎంపికైన మినార్ పల్లి సహకార సంఘం చైర్మన్ వామన రత్నకుమారి పామేశ్వర్ రావు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ వామన రత్నకుమారి పామేశ్వర్ రావు మాట్లాడుతూ, మినార్ పల్లి సహకార సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సహకార సంఘం పరిధిలోని రైతుల సమస్యలను పరిష్కరించడంతోపాటు వారి అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆమె అన్నారు. రైతులు పాలకవర్గ సభ్యుల సమిష్టి నిర్ణయాలతో ముందుకు సాగుతారని సాగుతానని చైర్మన్ వామన రత్నకుమారి పామేశ్వర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు, టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, మినార్ పల్లి సహకార సంఘం కార్యదర్శి హన్మాండ్లు, సహకార సంఘం డైరెక్టర్లు, గ్రామ సర్పంచ్ మూడ్ పద్మ తారాచంద్, మోతీరాం, షాకీర్ పటేల్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

కార్యకర్తకు అండగా కేటీఆర్

ముస్తాబాద్ అక్టోబర్ 30 (జనం సాక్షి) ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త జెల్ల భూమయ్య వైద్య ఖర్చుల నిమిత్తం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థిక సహాయం అందించారు.కేటీఆర్ అందించిన ఆర్థిక సహాయాన్ని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు గారి చేతుల మీదుగా భూమయ్య గారికి అందజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తకు అండగా నిలిచి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించిన కేటీఆర్ గారికి ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

మాజీ ఎంపీపీ అక్కిరాజు శ్రీనివాస్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ముస్తాబాద్ అక్టోబర్ 30 (జనం సాక్షి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఎంపీపీ మాజీ ఎ మం సి చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్‌ను సిరిసిల్ల పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించిన బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, పార్టీ సీనియర్ నాయకులు మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, మాజీ మండల కో అప్షన్ మెంబర్ అన్వర్ మాజీ సర్పంచ్ చాకలి రమేష్ పాల్గొన్నారు.

ఎలినినో ప్రభావంతో ఇల్లంతకుంట కరువు మండలంగా ప్రకటన

కొత్త బోర్లు వేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు తహసీల్దార్ సురేష్ కుమార్

ఇల్లంతకుంట అక్టోబర్ 30(జనంసాక్షి) ఎలినినో ప్రభావంతో ఇల్లంతకుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తహసీల్దార్ రాచకట్ల సురేష్ కుమార్ తెలిపారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో మండలంలో కొత్తగా బోర్లు వేయడంపై నిషేధం విధించినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా కొత్తగా బోర్లు వేస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని బోర్‌వెల్ యజమానులు, రైతులు గమనించి ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని తహసీల్దార్ సూచించారు.

బలిపీఠం కూల్చిన నిందితులపై చర్యలు తీసుకోవాలి

బోధన్, అక్టోబర్ 30 (జనంసాక్షి) : బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో జగజ్జనని మహంకాళి అమ్మ వారి మందిరం దగ్గర ఉన్న బలి పీఠంను కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 23 28వ తేదీన కూల్చివేయడం జరిగిందని, అట్టి కూల్చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్ ఆధ్వర్యంలో బోధన్ రూరల్ ఎస్సై రాజశేఖర్ కు శుక్రవారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బలిపీఠమును కూల్చివేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం

ఎన్నికల కోఆర్డినేటర్‌గా జెల్లోజి శ్రీనివాస్ పటేల్ నియామకం

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 30 (జనం సాక్షి) :తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం ఎన్నికల కోఆర్డినేటర్‌గా జెల్లోజి శ్రీనివాస్ పటేల్ నియమితులయ్యారు. కరీంనగర్‌లోని రాగా హోటల్‌లో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఈ నియామకాన్ని ప్రకటించారు. నవంబర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిటీని ఏర్పాటు చేశారు.తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం ఎన్నికల కోఆర్డినేటర్ జెల్లోజి శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ... రానున్న సంఘం ఎన్నికల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కుల సంఘంలోని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించి, ఎన్నికల ప్రక్రియలో అందరూ భాగస్వాములు అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. సంఘం అభివృద్ధికి, ఐక్యతకు తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

హిమ్మత్‌నగర్‌లో బోర్వెల్ రీఛార్జ్ పనులు పూర్తి

గంగాధర అక్టోబర్ 30(జనంసాక్షి): మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా ఈ నెల 24 న, గ్రామ సర్పంచ్ బీర్ల ఆనంద్ చేపట్టిన బోర్వెల్ రీఛార్జ్ పనులను శుక్రవారం విజయవంతంగా పూర్తి చేశారు.సర్పంచ్ చొరవతో మండలంలోనే ఈ విధమైన పనులు పూర్తి చేసుకున్న తొలి గ్రామంగా హిమ్మత్‌నగర్ నిలిచింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీర్ల ఆనందం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని ఎంతో పొదుపుగా వాడుకోవాలని రాబోయే తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బోర్వెల్ రీఛార్జ్ పద్ధతుల ద్వారా వర్షపు నీటిని భూమిలోకి పంపి భూగర్భ జల మట్టాలను పెంచవచ్చని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, గ్రామస్థులంతా నీటి సంరక్షణను ఒక ఉద్యమంలా చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎఈ జ్ఞానేశ్వరి, జేఈ సత్యం ప్రకాష్, కార్య దర్శి మమత ఉపసర్పంచ్ వెంకటేష్ ఎఫ్ఏ పద్మ పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు

అన్నదాతల్లో హర్షాతిరేకాలు!

రైతు సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన రైతులు

సదాశివనగర్ అక్టోబర్ 30 (జనంసాక్షి): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా రైతుల ఖాతాల్లోకి విడతల వారీగా పెట్టుబడి సాయం జమ అవుతుండటంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత సమయాల్లో పీఎం కిసాన్ నిధులను విడుదల చేస్తూ రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.వ్యవసాయ రంగానికి అండగా నిలుస్తూ, సాగు పెట్టుబడి అవసరాలకు ఉపయోగపడేలా కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకాన్ని కొనసాగించడం అభినందనీయమని రైతులు పేర్కొంటున్నారు. పెట్టుబడి సమయంలో అందే ఈ ఆర్థిక సాయం విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అన్నదాతలకు కొంత ఆర్థిక ఊరటనిస్తున్నాయని పేర్కొంటూ ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఆసుపత్రుల నిర్మాణ పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 30 (జనం సాక్షి);జిల్లాలో నూతన ఆసుపత్రుల భవన నిర్మాణ పనులను ప్రణాళికా ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.15వ ఆర్థిక సంఘం నిధులతో జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ల నిర్మాణం, అలాగే జిల్లా కేంద్రంలోని జీ జీ హెచ్, ఏరియా ఆసుపత్రి, సీ హెచ్ సీ ల్లో వసతుల కల్పన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ శాఖ, టీజీఎంఐడీసీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.15 ఆర్థిక సంఘం నిధులతో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 16 సబ్ సెంటర్ల నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికే 7 పూర్తి అయ్యాయి. మిగతా పనులు పురోగతిలో ఉన్నాయని, రుద్రంగి మండల కేంద్రంలో పీహెచ్ సీ భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని జిల్లా కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. టీజీఎంఐడీసీ ఆధ్వర్యంలో ఇల్లంతకుంటలో సీ హెచ్ సీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో ఆసుపత్రుల భవన నిర్మాణ పనులు ప్రణాళిక ప్రకారం శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. తుది దశలో ఉన్న భవన నిర్మాణ పనులను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని వసతులతో పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని జీ జీ హెచ్, వేములవాడ ఏరియా ఆసుపత్రి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట సీ హెచ్ సీ ల్లో కావాల్సిన వైద్యయంత్ర పరికరాలు, సామగ్రి, అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయించాలని ఆదేశించారు.ఇల్లంతకుంట సీ హెచ్ సీ నిర్మాణ పనులను గడువులోగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.ఇట్టి సమావేశంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుభాషిణి, వైద్యులు సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

దళిత, గిరిజన జర్నలిస్టులకు అన్యాయం జరిగితే ఊరుకోం

ముస్తాబాద్ అక్టోబర్ 30(జనం సాక్షి)తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజన జర్నలిస్టులపై దాడులు, అన్యాయాలు జరుగుతున్నాయని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నానని, తమ దళిత, గిరిజన జర్నలిస్టులపై అన్యాయం జరిగితే ఊరుకోబోమని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న హెచ్చరించారు. హైదరాబాద్ లోని పద్మిని హోటల్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ దళిత, గిరిజన జర్నలిస్టులపై జరుగున్న దాడులు, అన్యాయాన్ని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు ముఖ్యంగా పోలీసులు వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల సిరిసిల్లాకు చెందిన ఇద్దరు జర్నలిస్టులపై కరీంనగర్ పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించడం దారుణమని ఈ విషయంలో బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వారిపై చర్యలు తీసుకునే వరకు ఊరుకునే ప్రసక్తేలేదన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా దళిత, గిరిజన జర్నలిస్టులను ఐకమత్యం చేస్తూ, జిల్లా కమిటీలు లేని అన్ని జిల్లాలలో జిల్లా కమిటీలను పూర్తి చేస్తామన్నారు. అలాగే జిల్లా కమిటీల నిర్మాణం పూర్తయిన తరువాత త్వరలోనే రాష్ట్ర ద్వితీయ మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు అందించే అక్రిడిటేషన్ల జారీ విషయంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో దళిత, గిరిజన జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇంకా జరుగుతూనే ఉందని, దీనికి ప్రధాన కారణం దళిత, గిరిజన జర్నలిస్టులు అక్రిడిటేషన్ కమిటీలలో లేకపోవడమేనని అన్నారు. అర్హులైన దళిత, గిరిజన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు, ఇండ్ల స్థలాలు అందించే వరకు తమ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పోరాటం ఆగదని అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడి చేసినప్పటికి ప్రభుత్వం విధానంలో మార్పు లేదని విమర్శించారు. ప్రభుత్వ విధానం, రాష్ట్ర ముఖ్యమంత్రి పద్ధతి మార్చుకోకపోతే తమ తఢాఖా ఏందో చూపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవస్థాపక నాయకులు అరెల్లి మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు బాబు, కుంటోల్ల వెంకటస్వామి, తెడ్డు సాయిలు, , సంయుక్త కార్యదర్శి ఈరోల్ల పురుషోత్తం, ఆర్గనైజింగ్ కార్యదర్శి అరుణ్, ఉత్సవ కమిటీ రాష్ట్ర చైర్మన్ సంతోష్, కో కన్వీనర్ సురేష్, నాయకులు వెంకన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలను అరికట్టాలి

సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 జనం సాక్షి:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలను అరికట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం, లోటు వర్షాల నేపథ్యంలో నిత్యావసరాల ధరలు ఇప్పుడే ఆకాశాన్ని అంటుతున్నాయని, మార్కెట్లో గత రెండు సంవత్సరాల క్రితం దాన్యం ను గోదాములలో దాచిపెట్టి ఎల్ నినో భూతం చూపెట్టి బ్లాక్ మార్కెట్ ద్వారా దందా చేస్తున్నారనీ, కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఇలాంటి వాటిపై ఒక టాస్క్ ను అధికారుల బృందంతో ఏర్పాటు చేసి ఎల్ నినో ప్రభావం పోయేంత వరకు నిత్యావసరాల ధరలు ప్రభుత్వ నియంత్రణలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం పేదలకు ఇస్తున్న రేషన్ బియ్యం ఒక వ్యక్తికి 6 కిలోల బియ్యం అందిస్తుంది. అది సరిపోవడం లేదు ఒక్కొక్కరికి 12 కిలోల చొప్పున ఇవ్వాలి. ప్రభుత్వం ఈ మధ్య ప్రకటించినట్లు నిత్యావసర వస్తువులు అందించాలి. రేషన్ కార్డు లేని పేదలను, సంచార కుటుంబాలను గుర్తించి వారికి ఉచితంగా బియ్యం, నిత్యావసర వస్తువులు అందించాలి.ఉపాధి హామీలో పని దినాలను పెంచాలి. ఉపాధి లేక, జాబ్ కార్డు లేని వారికి ఉపాధి హామీలో పని కల్పించాలి. వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలి. పాడి, పశువులకు , మేకలు, గొర్రెలకు పశుగ్రాసం, వాటికి తాగునీరు అందుబాటులో ఉండే విధంగా యుద్ధప్రాతిపదికన ప్రణాళికలు రూపొందించాలి. పాడి, పశువుల రైతులను ఆదుకోవాలి.ఎల్ నినో ప్రభావంతో కార్మికుల ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. ఉపాధి కోల్పోయిన కార్మికులకు నెలకు 6,000 ఆర్థిక సాయం చేయాలి.మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇస్తామని చెప్పిన 2,000 ఆర్థిక సహాయాన్ని ఈ సందర్భంలో ఇవ్వాలి.ప్రతి ఇంట్లో నీరు వృథా కాకుండా పట్టణాల్లో, పల్లెల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 9,000 ఆర్థిక సహాయం చేయాలి.ఎల్ నినో ప్రభావం ఉన్నందున పంటలు పండించలేని స్థితి, కార్మికులు, కూలీలకు పని దొరకలేని స్థితి రాబోతుంది కావున విద్యార్థుల ఫీజులు మాఫీ చేయాలి ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలి.ప్రభుత్వ ఉద్యోగుల జీతాల నుండి ప్రతి సంవత్సరం కట్ చేస్తున్న హరిత నిధిని ప్రస్తుత విపత్తు సమయంలో ప్రజల కోసం ఖర్చు చేయాలి.ప్రజలను అధిక ధరల దోపిడీ నుండి కాపాడి, ఎల్ నినో అనే భయం నుండి ప్రజలను కాపాడాలని కోరుతున్నాం. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సూర్య శివాజీ, జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్య, ఐఎఫ్టియు నాయకులు శివ కుమార్,మోహన్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ రద్దు చేయాలని డిమాండ్

ఢిల్లీకి పయనమైన ఏఎంసీ చైర్మన్ తిరుపతి

రుద్రంగి, అక్టోబర్ 30 (జనం సాక్షి)ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నవంబర్ 1న జరగనున్న ఇండియా కూటమి మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, నాయకుల బృందం హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఢిల్లీకి బయలుదేరారు.ఈ సందర్భంగా చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని,దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా చేపడుతున్నామని తెలిపారు.ఢిల్లీ రామ్ లీలా మైదానంలో నవంబర్ 1న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న ఈ ర్యాలీలో కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని,సర్ ప్రక్రియను రద్దు చేయాలని ఆపోజిషన్ డిమాండ్ చేయనుంది.ఈ ర్యాలీకి దాదాపు లక్ష మంది

హాజరవుతారని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. రుద్రంగి నుండి కాంగ్రెస్ శ్రేణులు, పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఆయనకు పార్టీ కార్యకర్తలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, సర్పంచులు బొడిగె అనిల్, అవారి రమేష్, దూది శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

రుద్రంగి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

తహాశీల్దార్ పుష్పలతకు బిఆర్ఎస్ నాయకుల వినతి

రుద్రంగి, అక్టోబర్ 30 (జనం సాక్షి)తెలంగాణ ప్రభుత్వం జి.ఓ నం.03,20 26 ద్వారా రాష్ట్రంలో 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించగా,రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేవలం ఎల్లారెడ్డిపేట మండలాన్ని మాత్రమే పరిగణించడంపై రుద్రంగి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుద్రంగి మండల కేంద్రాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ రుద్రంగి బిఆర్ఎస్ నాయకులు గురువారం స్థానిక తహాశీల్దార్ పుష్పలత గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రుద్రంగి మండలంలో వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయన్నారు. సాధారణ వర్షపాతం కంటే 35-40 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, దీంతో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సగానికి పైగా ఎండిపోయి దాదాపు 60 శాతం వరకు పంట నష్టం జరిగిందని తెలిపారు. మండలంలో త్రాగునీటి వనరులు అడుగంటిపోయి బోర్లు, బావులు ఎండిపోయాయని, త్రాగునీటి కొరత తీవ్రంగా ఉందన్నారు.కావున వెంటనే రుద్రంగి మండలంలో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, నివేదికను జిల్లా కలెక్టర్ గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి, రుద్రంగి మండలాన్ని

కరువు మండలంగా ప్రకటించి రైతులకు తగిన సహాయం అందించి ఆదుకోవాలని భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున డిమాండ్ చేశారు.ఇట్టి వినతి పత్రం ప్రతులను జిల్లా కలెక్టర్, వేములవాడ శాసనసభ్యులకు పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, వార్డు సభ్యులు చెప్పాల గణేష్, ఉప్పులూటి గణేష్, నాయకులు గంగం మహేష్, లావుడియా మోహన్, అల్లూరి గంగారెడ్డి, గంగాధర్, గంగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు కల్పించాలి

నిజామాబాదు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 జనం సాక్షి: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రథమ చికిత్స అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం తగిన గుర్తింపు కల్పించాలని ఆర్ఎంపీ వ్యవస్థాపక అధ్యక్షుడు పులగం మోహన్ కోరారు. తమకు అవసరమైన శిక్షణ, ధ్రువీకరణ పత్రాలు లేదా గుర్తింపు కార్డులు జారీ చేసి, సేవలకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో ప్రజలు తొలుత స్థానిక ఆర్ఎంపీ, పీఎంపీలను సంప్రదిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వైద్య సదుపాయాలు అందుబాటులో లేని ప్రాంతాల్లో వీరు ప్రాథమిక సహాయం అందిస్తూ, అవసరమైన సందర్భాల్లో రోగులను మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్లాలని సూచిస్తున్నట్లు తెలిపారు.అయితే, కొందరు నిబంధనలకు విరుద్ధంగా వైద్యులుగా చలామణి అవుతూ చికిత్సలు అందించడం వల్ల వృత్తికి చెడ్డపేరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలను గౌరవిస్తూ, తమ పరిధికి లోబడి సేవలందించే వారికి, ఉల్లంఘనలకు పాల్పడే వారికి మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు.మరోవైపు, కొందరు ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు రోగులను

తమ ఆసుపత్రులకు పంపించాలని కమీషన్ల రూపంలో ప్రలోభ పెడుతున్నారని పలువురు గ్రామీణ వైద్య సహాయకులు ఆరోపించారు. రోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన వైద్య సేవలు పొందేందుకు సూచనలు చేస్తున్నామని తెలిపారు. రోగులను భయపెట్టి నిర్దిష్ట ఆసుపత్రుల్లో చేర్పించే విధానాలకు స్వస్తి పలకాలని ఆయన అభిప్రాయపడ్డారు.గత 15 నుంచి 20 ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తున్న అనుభవం తమకు ఉందని, రోగులకు అవసరమైన వైద్య సేవల స్థాయిని వివరించి, తగిన ఆసుపత్రికి వెళ్లేలా సూచించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తమకు తగిన శిక్షణ కల్పించడంతో పాటు, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా సేవలందించేందుకు స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని కోరారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జికి వినతిపత్రం అందజేసి, తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు.

ఓట్ బచావో- దేశ్ బచావో సభకు నిజామాబాద్ నుంచి కాంగ్రెస్ శ్రేణులు

100 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి పయనం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 జనం సాక్షి: జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న 'ఓట్ బచావో -- దేశ్ బచావో' భారీ బహిరంగ సభకు నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలుదేరారు.నగర కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు బస్సులు తదితర రవాణా మార్గాల ద్వారా శుక్రవారం ఢిల్లీకి పయనమయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు గడుగు గంగాధర్, నగర మేయర్ ఉమారాణి జెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. సభలో పాల్గొనేందుకు నగరం నుంచి బస్సులు, రైళ్లు,

విమానాలతో పాటు ఇతర రవాణా సౌకర్యాల ద్వారా సుమారు 100 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి బయలు దేరుతున్నారని ఆయన వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమంలో నగర నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు.

చదువుతోపాటు ఇతర రంగాల్లోనూ విద్యార్థుల ప్రతిభ

ఉత్తమ చిత్రాలు గీసిన బోయినపల్లి గురుకుల విద్యార్థులకు కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందన

రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 30 (జనం సాక్షి)ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు విద్యతోపాటు వివిధ రంగాల్లో ప్రతిభ చాటుతున్నారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. బోయినపల్లి టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జేసీ విద్యాలయానికి చెందిన పదో తరగతి విద్యార్థులు గీసిన చిత్రాలను శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పరిశీలించి వారిని అభినందించారు.విద్యాలయానికి చెందిన కె. వెంకటేష్ బాబు, కె. కార్తీక్, కె. శ్రీవాస్తవ్, యు. రాణాప్రతాప్ చిత్రకళలో ప్రతిభ కనబరిచారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, చిత్రకళ, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సంగీతం వంటి రంగాల్లోనూ రాణిస్తున్నారని పేర్కొన్నారు. బోయినపల్లి గురుకుల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతోపాటు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులోనూ అర్హత సాధించడం అభినందనీయమన్నారు.

జాడి సహకార సంఘం చైర్మన్‌గా సుందర్ రాజ్ పదవి బాధ్యతల స్వీకరణ

బోధన్, అక్టోబర్ 29 (జనంసాక్షి) : సాలూర మండలం జాడి సహకార సంఘం చైర్మన్ గా ఎంఎం సుందర్ రాజ్ గురువారం సాయంత్రం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై ఎంతో నమ్మకం ఉంచి తనకు ఈ పదవిని కట్టబెట్టిన బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని ఆయన స్పష్టం చేశారు. జాడీ సహకార సంఘం పరిధిలోని రైతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావ్, టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి, సహకార సంఘం కార్యదర్శి శివరామకృష్ణ, సహకార సంఘం డైరెక్టర్లు, గ్రామస్తులు మజర్, రైతులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

ముస్తాబాద్ అక్టోబర్ 30(జనం సాక్షి)సర్ ప్రక్రియ ను అడ్డం పెట్టుకుని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా ఓట్ల చోరికి పాల్పడుతున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగే ఇండియా కూటమి నిరసన ర్యాలీని విజయవంతం చేసేందుకు జనగామలో ఛలో ఢిల్లీ బస్సు యాత్రను డీసీసీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ జెండా ఊపి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల అధ్యక్షులు గజ్జెల రాజు, వీర్ణపెల్లి మండల అధ్యక్షులు సంతోష్, బోయినపల్లి మండల అధ్యక్షులు సూవీన్, సెస్ డైరెక్టర్ సుధాకర్,తంగళపెల్లి ఎస్సెల్ మండలం అధ్యక్షులు నాగరాజు, మర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దుద్దెడ భాను, మాజీ చెర్మెన్ రాములు నాయక్ తదితరులు పాల్గొని సుమారు 40మందికి పైగా ఢిల్లీకి బస్సులో బయలుదేరారు.

మంథనిలో శిఖర కలాపకర్షణ పూజలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు

మంథని, అక్టోబర్ 30, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని పురాతన శ్రీ గౌతమేశ్వర ఆలయంలో శిఖర కలాపకర్షణ కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గౌతమేశ్వరాలయ చైర్మన్ గుండా రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి గణపతి పూజ, పుణ్యాహవచనం, వాస్తు పూజ, నవగ్రహ పూజ, హోమం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు హాజరై పూజల్లో పాల్గొన్నారు. వారితో పాటు మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్మట్ల శీను, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఈవో రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం

కాపర్,వైర్ల,చోరీ

మంథని, అక్టోబర్ 30, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు మెయిన్ రోడ్ సైడ్ రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ను గురువారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ధ్వంసం చేసి అందులోని విలువైన కాపర్ వైర్ ను చోరీ చేసిన సంఘటన కలకలం రేపుతుంది. ఇటీవల కాలంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో ట్రాన్స్ఫార్మర్ల ధ్వంసం కాపర్ వైర్ల చోరీ ఘటనలు రోజురోజుకి తిరుగుతున్నాయి. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానా స్పదంగా కనిపిస్తే తమకు సమాచారం అందించాలని మంథని పోలీసులు తెలియజేశారు.

గుండారంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత

కమాన్ పూర్, అక్టోబర్ 30, (జనంసాక్షి): పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులైన యాదగిరి చిన్న లక్ష్మి, రాచకొండ లక్ష్మి, వడ్లకొండ కవిత, ముదం భాగ్య, పులిపాక స్వరూప, సజ్జనపు అరుణ, మోతె లక్ష్మి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ చేతుల మీదుగా శుక్రవారం మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అన్వర్ మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నిజం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అర్హులైన పేదలందరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ, గుండారం గ్రామ ఉపసర్పంచ్ అంబిరు రాజేందర్, మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, పిడుగు నరసయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిడుగు శంకర్, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లతో పాటు గుండారం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

హుస్నాబాద్,చిగురుమామిడి,కోహెడ మండలం నుండి తరలి వెళ్లిన నాయకులు

చిగురుమామిడి అక్టోబర్ 30 (జనంసాక్షి):ఓట్ చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పిలుపుతో చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి హుస్నాబాద్, చిగురు మామిడి,కోహెడ మండలాల నుండి కార్యకర్తలు,నాయకులు శుక్రవారం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఏఐసీసీ అగ్రనేత,లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనేందుకు హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రత్యేక బస్సుల్లో ఢిల్లీకి బయలుదేరి వెళ్తున్నట్లు తెలిపారు.రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సుల ద్వారా నాయకులు,కార్యకర్తలు ఢిల్లీకి వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు వెల్దండి రమణ,చిగురుమామిడి మండల అధ్యక్షులు అందె సురేష్, కోహెడ మండల అధ్యక్షుడు శెట్టి సుధాకర్,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మార్క రాజు గౌడ్, హుస్నాబాద్ కౌన్సిలర్లు బొలిశెట్టి రాజు,కేశవేణి రమేష్,సీనియర్ నాయకులు దండి కొమురయ్య, కర్ర రవీందర్,వడ్డెర కార్పొరేషన్ వైస్ చైర్మన్ బత్తుల బత్తుల వెంకటేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణు గోపాల్,డిసిసి కార్యదర్శి సాంబారి బాబు,రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,ఎనగందుల లక్ష్మణ్,మండల ఉపాధ్యక్షులు పచ్చిమట్ల జగన్ గౌడ్,ఉపసర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్, సైదాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సాయి,ఆసరి రఘు,కోహెడ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఢిల్లీకి వెళ్లారు.

జాతీయ వాదుల సంగమం సదస్సును విజయవంతం చేయండి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 జనం సాక్షి:నవంబర్ మూడో తేదీ భాగ్యనగరంలోని నాగోల్ శుభం కన్వెన్షన్ లో జరుగుతున్న పూర్వ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు, జాతీయవాదుల కలయిక కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుపుతూ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పూర్వ విద్యార్థి పరిషత్ నాయకులు ఎం జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ లో అనేక దశాబ్దాలుగా పనిచేసిన ఎక్కడెక్కడో స్థిరపడ్డటువంటి ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలతో పాటు రాష్ట్రంలో ఉన్నటువంటి పూర్వ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు అందరిని ఒక దగ్గరికి తీసుకురావడం కోసం ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. సంస్థ సిద్ధాంతం కోసం యూనివర్సిటీలలో, హాస్టళ్లలో నక్సలైట్ల కు, రాడికల్స్ కు వ్యతిరేకంగా పనిచేసే ఈరోజు అనేక క్యాంపస్ లను కాషాయం చేసినటువంటి పూర్వ విద్యార్థి పరిషత్ కార్యకర్తల యొక్క సమూహం ఒక వద్ద కలుసుకొని సదస్సు నిర్వహించడం శుభ పరిణామం. కావున ఈ యొక్క కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ఏ స్థాయిలో ఉన్న, ఏ రంగంలో ఉన్న అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి పరిషత్ జాతీయ కార్యదర్శి ఑ బిజెపి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్, కాసం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిలుగా విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అద్లూరి శ్రీనివాస్,యెండల సుధాకర్, స్వామి యాదవ్, చైతన్య, బిట్ల.రవి, బాలాజీ, వెంకటేష్, శరత్ చంద్రా, నవీన్, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ

విద్యాబోధన, భోజన నాణ్యతపై ఆరా

సిరికొండ, అక్టోబర్ 30 జనం సాక్షి: సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను మండల తహసీల్దార్ రవీందర్ రావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలు, పాఠ్యాంశాలపై అవగాహన, ఉపాధ్యాయుల బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువులో మరింత ప్రతిభ కనబరిచేందుకు క్రమశిక్షణతో పాటు నిరంతర సాధనతో ముందుకు సాగాలని సూచించారు.అనంతరం పాఠశాల వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, భోజన ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లు, వంటగది తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వసతిగృహంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు, పౌష్టికాహారం అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, పాఠశాల, వసతిగృహ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం యాజమాన్యం చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, కేర్‌టేకర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధి కోసమే సహకార సంఘాలు

బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు

బోధన్, అక్టోబర్ 29 (జనంసాక్షి) :
రైతుల అభివృద్ధి కోసమే సహకార సంఘాలు తోడ్పడుతాయని అయితే నూతన సహకార సంఘం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు రైతుల కోసం కృషి చేయాలని బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవభక్తుని నాగేశ్వరరావు స్పష్టం చేశారు. గురువారం బోధన్ మండలం పెంటాకలాన్ సహకార సంఘం చైర్మన్ గా సార్గం రాధిక పోతరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర రావు మాట్లాడుతూ, సహకార సంఘాల ద్వారా రైతులకు నిరంతరం సేవ చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని సహకార సంఘాలు అభివృద్ధి బాటలో పయనించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్ మాట్లాడుతూ, ప్రస్తుత ఎల్ నీ?నో ప్రభావం వల్ల రైతులు ఆరుతడి పంటలపైనే దృష్టి సారించాలని కోరారు. ఆరుతడి పంటలు వేసుకునే రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై పనిముట్లను సైతం అందించడం జరుగుతుందని అందువల్ల రైతులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ఆరుతడి పంటలను వేసుకోవాలన్నారు. కొంతమంది వరి పంటను వేయొద్దని ప్రభుత్వంను బదనాం చేస్తున్నారని అయితే రైతులు తమ నీటి లభ్యతను బట్టి వరి పంటను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, బోధన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకు దాము, సహకార సంఘం కార్యదర్శి బాబా, సహకార సంఘం డైరెక్టర్లు, పెగడాపల్లి సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, ఉప సర్పంచ్ షబ్బీర్, మంద నాగరాజు, మండల సర్పంచుల సంఘం కార్యదర్శి, కల్దుర్కి సర్పంచ్ జొన్నల నరేందర్ రెడ్డి, పెంటాకలాన్ సర్పంచ్ కర్లం కళావతి, బర్దిపూర్ సర్పంచ్ గోనె అమూల్య మహేష్, లంగ్డాపూర్ సర్పంచ్ శోభారాణి మధుకర్, భూలక్ష్మి క్యాంపు సర్పంచ్ బాల్ రెడ్డి, అంబం సర్పంచ్ గోపరి స్రవంతి సుమన్, ఆమ్దాపూర్ సహకార సంఘం చైర్మన్ సూర రవి, సాలంపాడ్ సహకార సంఘం చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ లు దొనకంటి రాజారెడ్డి, రమేష్ గౌడ్, కెపి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణారెడ్డి, పాల్ద భాస్కర్ రెడ్డి, సహకార సంఘం పరిధిలోని గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

హెచ్సీఏ వన్డే లీగ్‌లో అదరగొట్టిన మంథని యువ క్రికెటర్ ఖాజా మజహరుద్దీన్

మంథని, అక్టోబర్ 30, (జనంసాక్షి) :
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీ ఏ) ఆధ్వర్యంలో జరుగుతున్న వన్డే లీగ్‌లో మంథనికి చెందిన యువ క్రికెటర్ ఖాజా మజహరుద్దీన్ అదరగొట్టాడు. మారేడ్‌పల్లి జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఎలిగెంట్ జట్టు తరఫున బరిలోకి దిగిన ఖాజా మజహరుద్దీన్ తన 10 ఓవర్ల కోటాలో ఒక మెయిడిన్‌తో 48 పరుగులు మాత్రమే ఇచ్చి కీలకమైన 5 వికెట్లు పడగొట్టాడు. తన పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాడు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జమీల్ అహ్మద్ తనయుడైన ఖాజా మజహరుద్దీన్, భారత జట్టు వైస్ కెప్టెన్ తిలక్ వర్మకు చిన్నప్పటి నుంచి కోచింగ్ ఇస్తున్న ప్రముఖ కోచ్ సలాం బయాష్ వద్ద శిక్షణ పొందుతున్నాడు. ఈ సందర్భంగా ఖాజా మజహరుద్దీన్ మాట్లాడుతూ "మంథనికి మంచి పేరు తీసుకురావడమే నా లక్ష్యం. నా కలలను నిజం చేసుకోవడానికి హైదరాబాద్‌లో ఉంటూ కష్టపడుతున్నాను. నా సొంతూరైన మంథనికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరుకుంటున్నాను" అని తెలిపాడు. ఐదు వికెట్ల ఘనత సాధించిన ఖాజాపై మంథని ప్రాంత ప్రజలు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.

సేంద్రీయ ఎరువులు వాడి భూసారాన్ని పరిరక్షించుకోవాలి

కథలాపూర్ అక్టోబర్ 30 (జనంసాక్షి)
కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో కేతు బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి కన్నం యోగిత మాట్లాడుతూ రసాయనిక ఎరువులను తగ్గించుకొని సేంద్రియ ఎరువులు వాడి భూసారాన్ని పరిరక్షించుకోవాలని అలాగే పచ్చి రొట్ట ఎరువులు ద్వారా నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అలాగే కోయకాలను కాల్చకుండా నేలలో కల్యాదునట్లయితే నేలలోని సూక్ష్మజీవులు వృద్ధి చెంది ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు అలాగే ఎల్నీనో పరిస్థితుల వలన వర్షాభావం ఉంటుంది కాబట్టి రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను మాత్రమే పండించాలని కోరడం జరిగింది అలాగే ఆరుతడి పంటలు అయినటువంటి పెసర మినుము శనగ మొక్కజొన్న విత్తనాలు సబ్సిడీపై ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని తెలపడం జరిగింది కావున రైతులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ముథం రవి, ఉప సర్పంచ్ మల్లయ్య, పాక్స్ చైర్మన్ ఎండి మోబిన్,ఏ ఈ వో సంధ్య రాణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

చొప్పదండి ,అక్టోబర్ 30 (జనం సాక్షి):
మండలంలోని మంగళపల్లి గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ను పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ లు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మనోహర్లు మాట్లాడుతూ గత పదేళ్ల భారాస ప్రభుత్వంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డు అందించడంతో పాటు సన్న బియ్యంతో వారి కడుపు నింపుతున్నామన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కృషి, పట్టుదలతో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళ్తుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాబోవు రోజుల్లో తీవ్రమైన కరువు ఏర్పడనుందని నీటి నిలువలు తగ్గి సాగునీటికి తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున దాని ప్రభావాన్ని కొంతమేర తగ్గించడానికి నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి అవసరం తక్కువగా ఉండే ఆరుతడి పంటలను సాగుచేయాలని కోరారు. అనంతరం అధికారులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మంగళపల్లి సర్పంచ్ పెద్దెల్లి శారద సురేష్, ఉప సర్పంచ్ ఏవన్ రెడ్డి, కౌన్సిలర్స్ గుర్రం సుజీత్ రెడ్డి, పిట్టల వెంకటేష్,కొలిమికుంట సర్పంచ్ చొక్కాల తిరుపతి,మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతి రెడ్డి, వార్డ్ సభ్యులు, నాయకులు నెరుమట్ల మల్లేశం, పెరుమండ్ల గంగయ్య, ముద్దం తిరుపతి, వడ్లూరి శ్రీనివాస్, వెల్మ కృష్ణ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సోమిడి శ్రీనివాస్,నల్లాల అఖిల్, బండారి రాజేష్, గ్రామ ప్రజలు నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

కమాన్ పూర్ తహసిల్దారు వాసంతి

కమాన్ పూర్, అక్టోబర్ 30, (జనంసాక్షి) :
చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసిల్దారు వాసంతి సూచించారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామంలో శుక్రవారం జరిగిన సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అధ్యక్షతన నిర్వహించగా తాసిల్దార్ పాల్గొని, మాట్లాడారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు సమస్యలపై స్పందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకోవాలని, సక్రమంగా అందేలా చూడాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో సమ స్యలు ఏమైనా ఉన్నాయా, కుల దూషణలు జరుగుతున్నాయా, ఎంతమందికి చట్టంపై అవగాహన ఉందనే అంశాలను అధికారులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబెర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షురాలు ఇరుగురాల భాగ్యలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ.. చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ, ఆర్ఐ స్రవంతి, ఏఎస్ఐ, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, జీపీఓ, వార్డు సభ్యుల ఫోరం మండల అధ్యక్షులు ఇరుగురాల పరమేశ్వర్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్ లలో ఓపెన్ హౌస్

బోధన్, అక్టోబర్ 30 (జనంసాక్షి) :
పోలీసు అమరవీరుల సనీస్మరణ దినోత్సవాల్లో భాగంగా శుక్రవారం విద్యార్దులకు బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమంను నిర్వహించారు. విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్, రిసెప్షన్ డ్యూటీస్, ఫిర్యాదు దారులతో ఏవిదంగా మాట్లాడాలి, డయల్ 112 కాల్స్ రిసీవ్ చేసుకునే విధానం, రీచ్ అయ్యి వారి ప్రాబ్లమ్స్ సాల్వ్ చేసే పద్ధతినీ పిల్లలకు వివరించడం జరిగింది. పోలీస్ అమరవీరుల త్యాగాలగూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ, రాకాసిపేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఎస్సైలు హబీబ్ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో..
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాలూర మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ అధికారులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసుల విధులు, బాధ్యతలు, పోలీస్ శాఖలో ఉపయోగించే పరికరాలు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రమశిక్షణ, సమయపాలన, చట్టాల పట్ల గౌరవం ప్రతి ఒక్కరికీ అవసరమని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చెడు వ్యసనాలకు మరియు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, పోలీసుల పట్ల ఉన్న అపోహలను తొలగించడం, పోలీస్ మరియు ప్రజల

మధ్య స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఎయిర్ రైఫిల్, పిస్టల్ షూటింగ్ అకాడమీ ప్రారంభం

ముఖ్య అతిథిగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 30 (జనంసాక్షి) : స్థానిక నగరంలోని పద్మనగర్, పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థుల కోసం 10 మీటర్ల ఎయిర్ రైఫిల్, పిస్టల్ షూటింగ్ అకాడమీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఈ ప్రసాదరావు మాట్లాడుతూ... విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యమిస్తూ, విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేశామని చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు తెలిపారు. అలాగే షూటింగ్ క్రీడ వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, సహనం, మానసిక స్థిరత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి దోహదపడుతుంది. లక్ష్యం పై దృష్టి కేంద్రీకరించడం, ఒత్తిడిని అధిగమించడం, సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం వంటి నైపుణ్యాలను ఈ క్రీడ ద్వారా అభివృద్ధి చేసుకోవచ్చు. పాఠశాల స్థాయిలోనే శిక్షణ పొందడం వల్ల విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరుచుకుని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పారమిత హెరిటేజ్ పాఠశాల ఆధునిక క్రీడా సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యార్థులకు కొత్త అవకాశాలను కల్పిస్తోంది. తగిన శిక్షణ, నిరంతర సాధన, నిపుణుల మార్గదర్శకత్వంతో విద్యార్థులు షూటింగ్ క్రీడలో తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఈ అకాడమీ ఉపయోగపడనుంది. ఈ షూటింగ్ అకాడమీ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో ప్రతిభావంతులైన షూటర్లను తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, వృక్షం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, షూటింగ్ రేంజ్ ఆఫీసర్ బొప్పు సత్యం, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దళిత వింగ్ (టీఆర్ఎస్) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా చంటి శ్రీనివాస్ నియామకం

కరీంనగర్ టౌన్ అక్టోబర్ 30, (జనంసాక్షి)

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) కరీంనగర్ జిల్లా దళిత వింగ్ అధ్యక్షుడిగా చంటి శ్రీనివాస్ నియమితులయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు పార్టీ జిల్లా అనుబంధ విభాగాల కమిటీని ప్రకటించగా, ఇందులో భాగంగా చంటి శ్రీనివాస్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు చంటి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితకు, పార్టీ అగ్రనాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో దళిత సామాజిక వర్గాల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లా, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. చంటి శ్రీనివాస్ నియామకం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతల్లో ఆయన విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ముస్తఫానగర్ పాఠశాలకు కిచెన్, టాయిలెట్ల నిర్మాణానికి రూ.5.80 లక్షల నిధులు మంజూరు

నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ బండ సుకన్య దేవయ్య

గంభీరావుపేట, అక్టోబర్ 30, జనం సాక్షి:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పనకు రూ.5.80 లక్షల నిధులు మంజూరయ్యాయి. పాఠశాలలో కిచెన్ సౌకర్యం లేకపోవడంతో పాటు సరిపడా టాయిలెట్లు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గం ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై స్పందించిన అధికారులు కలెక్టర్ అనుమతితో వి.బి.జి. రామ్‌జీ ఉపాధి హామీ పథకం కింద కిచెన్ నిర్మాణానికి రూ.3.20 లక్షలు, టాయిలెట్ల నిర్మాణానికి రూ.2.60 లక్షలు మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం గ్రామ సర్పంచ్ బండ సుకన్య దేవయ్య నిర్మాణ పనులకు ముహూర్తం చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివంది దేవేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, వార్డు సభ్యులు వీరభైన రమేష్, అనంత భారతి, దోమకొండ కృష్ణకాంత్ యాదవ్, చెరుపల్లి సాగర్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు బండ రమేష్, చెరుపల్లి రాజేందర్, శివంది దేవేందర్, బండ రవికుమార్, గొరిగారి నాగరాజు, బండ దేవయ్య, అనంత నర్సింలు, కొక్కు దేవేందర్ యాదవ్, కుడకల రాజలింగం, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లింగన్నపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అల్లెపు రమేష్ నియామకం

నూతన అధ్యక్షుడికి కాంగ్రెస్ శ్రేణుల శుభాకాంక్షలు

గంభీరావుపేట, అక్టోబర్ 30, జనంసాక్షి:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అల్లెపు రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అల్లెపు రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామ శాఖ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, చీటీ ఉమేష్ రావు, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, రాష్ట్ర మంత్రులు ఆది శ్రీనివాస్, పొన్నం ప్రభాకర్‌తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

లంబాడిపెల్లి గ్రామంలో కేత్ బచావో

మల్యాల అక్టోబర్ 30 (జనంసాక్షి)

మల్యాల మండలం లంబాడిపెల్లి గ్రామంలో కేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రైతులు ఏలినినో ప్రభావము ఎక్కువగా ఉండటంవల్ల పంటలను రక్షించుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు తమ పొలాలలో పంట కుంటలు విబిజి రాంజీ పథకం క్రింద ఏర్పాటు చేసుకోవడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని, యాసంగిలో ఆరుతడి పంటలు వేయాలని, ఉద్యానవన శాఖ క్రింద తక్కువ నీటితో, తక్కువ రోజులు పంట అయిన కూరగాయలు, పూల తోటలు, మామిడి, ఆయిల్ పామ్ సాగు చేపట్టి మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరాఠీ సంధ్య రాణి, ఏవో చంద్ర దీపక్, సత్తయ్య, ఏఈఓ వరుణ్, అలువల గంగా మల్లయ్య, సింగారి గంగాధర్, గంగుల మల్లయ్య, మామిడి రాకేష్ రైతులు పాల్గొన్నారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణకు కరీంనగర్ సిబ్బంది

అమలాపురం బయలుదేరిన 131 మంది విద్యుత్ సిబ్బంది.. 13 ప్రత్యేక బృందాల ఏర్పాటు

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 30 (జనంసాక్షి): అర్ణబ్ తుఫాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు దెబ్బతిని విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పునరుద్ధరణ పనులకు కరీంనగర్ విద్యుత్ సిబ్బంది సిద్ధమయ్యారు. తుఫాను కారణంగా విద్యుత్ అంతరాయంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు త్వరితగతిన సరఫరా అందించాలనే లక్ష్యంతో కరీంనగర్ సర్కిల్ నుంచి 131 మంది సిబ్బందితో కూడిన 13 ప్రత్యేక బృందాలు శుక్రవారం అమలాపురం ప్రాంతానికి బయలుదేరాయి.

విద్యుత్ సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సహాయక బృందాలను పంపించినట్లు కరీంనగర్ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు ఏ. విజేందర్ రెడ్డి తెలిపారు. ఐదుగురు గుత్తేదారుల ఆధ్వర్యంలో 13

బృందాలుగా సిబ్బందిని విభజించి మరమ్మతు పనులకు అవసరమైన యంత్రాలు, వాహనాలను సమకూర్చినట్లు వివరించారు.

ఈ బృందాలతో పాటు నాలుగు ఆగర్ యంత్రాలు, ఐదు వాహనాలను కూడా అమలాపురానికి పంపించారు. తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, లైన్ల మరమ్మతులు చేపట్టడంతో పాటు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే పనుల్లో సిబ్బంది పాల్గొననున్నారు. అవసరమైన ప్రాంతాల్లో మరమ్మతు పనులను వేగవంతం చేసి ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు తొలగించేందుకు బృందాలు కృషి చేయనున్నాయి.

విపత్కర పరిస్థితుల్లో మరో రాష్ట్రానికి వెళ్లి విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో భాగస్వాములు కావడం ద్వారా కరీంనగర్ విద్యుత్ సిబ్బంది సేవాభావాన్ని చాటుతున్నారని అధికారులు తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పర్యవేక్షక ఇంజినీరు ఏ. విజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను, షీల్టును తొలగిస్తున్నాం

మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి

సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 30 (జనంసాక్షి) సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మురికి కాలువల వెంట పెరిగిన పిచ్చి మొక్కలను బహిరంగ ప్రదేశాలలో పేరుకుపోయిన చెత్తకుప్పలను తొలగిస్తూ మురికి కాల్వలలో పూడిక తీస్తూ నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమంలో భాగంగా గత శనివారం నాడు నెహ్రూ నగర్, సుభాష్ నగర్, గాంధీనగర్ ల మీదుగా ప్రవహిస్తున్న ప్రధాన మురికి కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, మురికి షీల్ట్ ను, కాల్వ వెంట పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తూ పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ ప్రధాన మురికి నీటి కాలువ పూడికతీత పనులు ప్రారంభించిన నుండి ఇప్పటివరకు కాలువలో నీటి ప్రవాహ వ్యవస్థ కాస్త మెరుగుపడిందని సాధ్యమైనంత త్వరలోనే పూర్తిస్థాయిలోనే కాలువలో మురికినీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్లాస్టిక్ వ్యర్థాలను షిల్ట్ తొలగిస్తామని అన్నారు.. ఈ పర్యటనలో వైస్ చైర్మన్ దార్ల సందీప్ , కౌన్సిలర్ సభ్యులు దార్ణం అరుణ లక్ష్మీనారాయణ , గుండ్లపల్లి నీరజ పూర్ణ చందర్, మెరుగు మంజుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ దార్ణం లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జిందం చక్రపాణి, ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, గుండ్లపల్లి గౌతమ్, మున్సిపల్ డి.ఈ, వాణి,ఏ.ఈ, నరసింహస్వామి, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగకు అందక నిరాశ చెందిన

ఆడపడుచులకు ఊరట..

మండలానికి చేరిన17500 చీరలు..

గంభీరావుపేట, అక్టోబర్ 30, జనంసాక్షి: మహిళలకు ప్రభుత్వం తీపి కబురు అందించనుంది. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు అందాల్సిన చీరలు సమయానికి పంపిణీ కాకపోవడంతో ఆడపడుచులు నిరాశకు గురైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దీపావళి పండుగలోగా మహిళా సంఘాల ద్వారా మహిళలకు ఇంద్రమ్మ చీరలు పంపిణీ చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి శుక్రవారం17500 ఇంద్రమ్మ చీరలు చేరుకున్నాయి. త్వరలోనే మహిళా సంఘాల ఆధ్వర్యంలో అర్హులైన మహిళలకు చీరలు పంపిణీ చేయనున్నట్లు సమాచారం. దీంతో బతుకమ్మ పండుగకు చీరలు అందక నిరాశ చెందిన మహిళల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి.

బియ్యం ధరలపై రాష్ట్ర వ్యాప్తంగా దాడులు

జిల్లా మంత్రి, అధికార యంత్రాంగం మౌనమెందుకు?

న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్..

జగిత్యాల (అక్టోబర్ 31) జనంసాక్షి: రాష్ట్రవ్యాప్తంగా బియ్యం ధరల నియంత్రణ కోసం అధికారులు దాడులు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో జగిత్యాల జిల్లాలో మాత్రం జిల్లా యంత్రాంగం, జిల్లా మంత్రి మౌనంగా ఉండటానికి కారణమేంటని న్యాయ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షుడు, న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ ప్రశ్నించారు. బియ్యం ధరల పెరుగుతుండటంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, సంబంధిత అధికారులు ఎందుకు సమర్థవంతమైన తనిఖీలు నిర్వహించడం లేదని ఆయన నిలదీశారు. రాష్ట్రవ్యాప్తంగా చర్యలు తీసుకుంటున్నప్పుడు జగిత్యాల జిల్లాలో మాత్రం నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. జిల్లాలోని బియ్యం మిల్లులు, గోదాములు, హోల్‌సేల్, రిటైల్ దుకాణాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించి, అధిక ధరలకు విక్రయాలు లేదా ఇతర అక్రమాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై స్పందించాల్సిన జిల్లా మంత్రి, అధికారులు మౌనం వీడి ప్రజలకు సమాధానం చెప్పాలి. బియ్యం ధరల నియంత్రణలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజల తరపున పోరాటం ఉధృతం చేస్తామని కూర్మాచలం ఉమా మహేష్ హెచ్చరించారు.

నిరుపిస్తే సర్పంచ్ గా రాజీనామా చేస్తా ఎంపీ తో రాజీనామా చేపిస్తారా

బిజెపి నాయకులకు తాట్లవాయి సర్పంచ్ సవాల్ రేపు ఉదయం 10 గంటలకు మహిళా సంఘంభవనంకు రండి అభివృద్ధిని చర్చిందాం ఆరోపణం నిరూపిస్తారా

రాయికల్ అక్టోబర్ జనం సాక్షి : రాయికల్ పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్వహించిన ప్రెస్ మీట్ లో తాట్లవాయి సర్పంచ్ ఆకుల మల్లేశం మాట్లాడుతు బీజేపీ నాయకులు నాపై వ్యక్తిగత లంచం ఆరోపణలు చెయ్యడం రాజకీయ విమర్శలు చెయ్యవచ్చు కానీ వ్యక్తిగత విమర్శలు చెయ్యడం సరికాదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో మహిళా భవనం నిర్మాణం కాగ అట్టి వెలుగు బాట మహిళా సంఘం సభ్యులు ప్రారంభోత్సవ వేడుకను నా సహకారంతో ఘనంగా నిర్వహించారని,నేను గ్రామఅభివృద్ధిలో భాగంగా చారిత్రక తాట్లవాయి రామాయలంకు గాని హనుమాన్ ఆలయానికి ఎంపీ ఎలాంటి నిధులు ఇవ్వలేదని గెలిచి ఏడు సంవత్సరాలు గడిచాయని నిధులు మంజూరు చెయ్యండి అని సభ సాక్షిగా మాట్లాడడం జరిగిందని అట్టి మాటలను వక్రీకరించి బిజెపి నాయకులు మాట్లాడారని లంచం ఆరోపణ నిరూపిస్తే నేను సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని మీరు ఎంపీ తో రాజీనామా చేపిస్తారా చర్చకు సిద్ధమైతే రేపు ఉదయం మహిళా సంఘం భవనం వద్దకు రండి అంటూ సవాలు విసిరారు ఇతరుకు సహాయం చెయ్యడం తప్పు లంచాలు తీసుకొనే వాళ్ళం కాం అని గతంలో వేరే ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు సంబంధించిన నిధులు అవి రాష్ట్రవాటా గా పన్నులు చెల్లించి నందుకు రావాల్సిన నిధులే అని ప్రజలు గత రెండు ధపాలుగా నన్ను ప్రజలు గెలిపిస్తేనే నేను గెలిచాను అని ప్రజా ప్రతినిధిగా అభివృద్ధి నిధులు అడిగితె లంచం ఆరోపణ చేస్తారా ? ఇది కరెక్ట్ పద్దతి కాదని సవాలు స్వీకరించి మహిళా సంఘం భవనం వద్దకు రావాలని లంచం ఆరోపణలు నిరూపించని యెడల జగిత్యాల నియోజకవర్గ నాయకురాలు మరియు ఎంపీ ఇద్దరి రాజీనామాకు సిద్ధం కావాలని అసత్య ఆరోపణలు చేసే మీకు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి వైస్ గుజ్జల మోహన్ రెడ్డి ,సర్పంచ్ బెజ్జంకి మోహన్ నాయకులూ కోల శ్రీనివాస్ ,తలారి రాజేష్ ,మోర హన్మండ్లు, సాయిరాజ్ లావుద్య సంధ్యారాణి పాల్గొన్నారు

తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం ఎన్నికల కోఆర్డినేటర్‌గా జెల్లోజి శ్రీనివాస్ పటేల్ నియామకం

కరీంనగర్,క్రైమ్ అక్టోబర్ 30 (జనంసాక్షి) : తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం ఎన్నికల కోఆర్డినేటర్‌గా జెల్లోజి శ్రీనివాస్ పటేల్ నియమితులయ్యారు.కరీంనగర్‌లోని రాగా హోటల్‌లో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఈ నియామకాన్ని ప్రకటించారు. నవంబర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెల్లోజి శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ, రానున్న సంఘం ఎన్నికల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కుల సంఘంలోని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించి, ఎన్నికల ప్రక్రియలో అందరూ భాగస్వాములు అయ్యే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. సంఘం అభివృద్ధికి, ఐక్యతకు తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

మరణంలోనూ మానవత్వం.. ఇద్దరికి చూపునిచ్చిన రాజేశ్వరి..

- విషాదంలోనూ తల్లి చివరి కోరికకు కుటుంబ సభ్యుల పెద్ద మనసు
- నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించిన ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సిబ్బంది
- అభినందించిన కార్పొరేటర్లు, సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

గోదావరిఖని, జనంసాక్షి : తాను మరణించినా.. మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు ఆమె. కన్నుమూసిన తల్లి నేత్రాలను దానం చేసి, ఆమె చూపును సజీవంగా ఉంచారు కుటుంబ సభ్యులు. పలువురికి ఆదర్శంగా నిలిచిన ఈ ఘటన పెద్దపల్లి జిల్లా గోదావరిఖని తిలక్‌నగర్‌లో చోటుచేసుకుంది.

అవగాహన కల్పించిన కార్పొరేటర్లు:

స్థానిక తిలక్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు, సోషల్ మీడియా వారియర్ నంది వెంకటేష్ తల్లి రాజేశ్వరి (51) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు మృతురాలి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ ఎండీ. ముస్తఫా ద్వారా కార్పొరేటర్ గట్ల రమేష్ నేత్రదానం ప్రాముఖ్యతను వివరించారు. ఆమె నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చని తెలిపారు. దీంతో స్పందించిన కుమారుడు వెంకటేష్ కుటుంబ సభ్యులను ఒప్పించి తల్లి నేత్రాలను దానం చేసేందుకు ముందుకొచ్చారు. శుక్రవారం సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ నేత్రాలను సేకరించారు. అనంతరం వాటిని భద్రపరిచి హైదరాబాద్‌కు తరలించారు.

పాడెమోసిన కార్పొరేటర్లు:

మృతురాలి పార్థివదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నగర మాజీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ బొంతల రాజేష్, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ ఎండీ. ముస్తఫా, కార్పొరేటర్ గట్ల రమేష్ సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. నేత్రదానం మహోన్నతమైన కార్యమని, విషాద సమయంలోనూ ముందుకొచ్చిన కుటుంబ సభ్యులను అభినందించారు. ప్రతి ఒక్కరూ మరణానంతరం నేత్రదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బొంతల రాజేష్‌తో కలిసి కార్పొరేటర్ ధూళికట్ట సతీష్ పాడె మోశారు.

అభినందించిన సదాశయ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు:

కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వెల్దీ కవిత, అనంతరాములు, కే.ఎస్. వాసు, ధీటి వెంకటస్వామి, శశికళ, జ్యోతి, అన్నపూర్ణ, గోలివాడ చంద్రకళతో పాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి. మల్లికార్జున్, కే. రాజేందర్, బంక రామస్వామి, కొదాటి ప్రవీణ్ తదితరులు అభినందించారు.

రెమిడియేషన్, ఖాన్ అకాడమీ, ఎఫ్.ఎల్.ఎన్. తరగతులను నిరంతరం పర్యవేక్షించాలి

పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- విద్యార్థుల్లో వినడం, మాట్లాడడం, చదవడం, సృజనాత్మకంగా రాయడం వంటి భాషా నైపుణ్యాలను పెంపొందించాలి..
- ఖాన్ అకాడమిలో విద్యార్థుల రిజిస్ట్రేషన్, అభ్యసన ఫలితాలపై నిరంతర పర్యవేక్షణ..
- 7 మండలాల ఎం.ఈ.ఓలు, ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ..

గోదావరిఖని, జనంసాక్షి : పాఠశాలల్లో నిర్వహిస్తున్న రెమిడియేషన్ తరగతులు, ఖాన్ అకాడమీ పాఠాలు, ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమాలను మండల విద్యాధికారులు (ఎం.ఈ.ఓలు), ప్రధానోపాధ్యాయులు (హెచ్.ఎం.లు) నిరంతరం పర్యవేక్షించాలని ×జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

శుక్రవారం గోదావరిఖనిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడు మండలాల మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టుల్లో నిర్వహిస్తున్న రెమిడియేషన్ తరగతుల పురోగతిని నిరంతరం సమీక్షించాలని, ఖాన్ అకాడమిలో విద్యార్థుల రిజిస్ట్రేషన్, అభ్యసన ఫలితాలు, ఇతర పరిపాలనా అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదిలో ఫెసిలిటేటర్లుగా వ్యవహరించాలని, విద్యార్థులు నేర్చుకున్న విషయాలను వారే స్వయంగా మాట్లాడేలా ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులు కేవలం వినేవారిగా కాకుండా, నేర్చుకున్న అంశాలను అర్థం చేసుకొని స్వయంగా వ్యక్తీకరించేలా బోధనా పద్ధతులు ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలైన వినడం, మాట్లాడడం, చదవడం, సృజనాత్మకంగా రాయడం వంటి సామర్థ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి, అవసరమైన అదనపు బోధన అందించడం ద్వారా విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు.

రెమిడియేషన్ తరగతులపై ప్రత్యేక దృష్టి..

తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టుల్లో విద్యార్థుల వెనుకబడిన అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు నిర్వహిస్తున్న రెమిడియేషన్ తరగతులు సమర్థవంతంగా కొనసాగాలని కలెక్టర్ సూచించారు. ఆయా తరగతుల ఫలితాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, విద్యార్థుల ప్రగతిని అంచనా వేయాలని ఎం.ఈ.ఓలు, హెచ్.ఎం.లకు తెలిపారు.

ఖాన్ అకాడమి నమోదు, ఫలితాల పర్యవేక్షణ..

ఖాన్ అకాడమిలో విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు, విద్యార్థులు డిజిటల్ అభ్యసన ద్వారా సాధిస్తున్న ప్రగతిని పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థుల వినియోగం, అభ్యసన ఫలితాలను సమీక్షిస్తూ అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు.

ఎఫ్.ఎల్.ఎన్. ప్రగతిపై సమీక్ష..

అనంతరం మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తమ తమ పాఠశాలల్లో విద్యార్థుల అభివృద్ధి, అభ్యసన ప్రగతికి సంబంధించిన అంశాలపై చర్చించారు. పాఠశాలల తనిఖీల వివరాలను సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం పురోగతి, ఏ బుక్ ఆన్ డిజిటల్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జి. శారద, ఏ.ఎం.ఓ. డా. పి.ఎం. షేక్, రామగుండం మండల విద్యాధికారి మల్లేశం, అంతర్గాం, పాలకుర్తి, కమాన్‌పూర్, మంథని, రామగిరి, ముత్తారం మండలాల విద్యాధికారులు, ఆలోకిట్ ప్రతినిధులు ప్రమోద్, సమీద్, స్కూల్స్ ఇన్‌స్పెక్షన్ టీమ్ లీడర్ సి.హెచ్. ఆగయ్య, డి.ఆర్.పి.లు గడ్డం జగదీశ్వర్, కృష్ణమోహన్, జె. శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్, రమేష్, మంజుల, జ్యోతి, రవి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంఘం సంక్షేమానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసిన బోయినపల్లి మండల రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

బోయినపల్లి, అక్టోబరు 30 (జనంసాక్షి)

బోయినపల్లి మండల రెడ్డి సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గ సభ్యులు శుక్రవారం చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు.

సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుడి శ్రీనివాస్ రెడ్డి, మానేరు లక్ష్మారెడ్డి, ముచ్చ శ్రీనివాస్ రెడ్డి, ముచ్చ శేఖర్ రెడ్డి, కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు పాశం నారాయణ రెడ్డి, కంకణాల పురుషోత్తం రెడ్డి, ద్యావ నరేందర్ రెడ్డి, గోలి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డబ్బు వెంకట్ రెడ్డిలను ఎమ్మెల్యే సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ బోయినపల్లి మండల రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి, సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరెం సింగిల్ విండో చైర్మన్ వన్నెల మమత రమణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ అనుపట్ల శ్రీలత తిరుపతిరెడ్డి, సంఘం సభ్యులు కొమ్ముల ఆనందరెడ్డి, గుడి రవీందర్ రెడ్డి, ఆముదాల లక్ష్మారెడ్డి, గోగూరి చంద్రారెడ్డి, మోతె ఎల్లారెడ్డి, ఏమిరెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అండర్ -19 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన తేజా స్ విద్యార్థి

తేజస్ అకాడమీ చైర్మన్ సిహెచ్ సతీష్ రావు

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 30 (జనంసాక్షి) :

తేజస్ కళాశాలకు చెందిన విద్యార్థి కె . అభిషేక్ అండర్-19 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన అండర్-19 క్రికెట్ సెలక్షన్స్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి అభిషేక్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని కళాశాల చైర్మన్ సతీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా తేజస్ కళాశాల చైర్మన్ సతీష్ రావు మాట్లాడుతూ... ఈ నెల 31 నుంచి నవంబర్ 3వ తేదీ వరకు మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు తరఫున అభిషేక్ ప్రాతినిధ్యం వహించనున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా అభిషేక్‌ను కళాశాల చైర్మన్ సతీష్ రావు , క్రికెట్ కోచ్ నరేన్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లో మరింత ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేటలో

మూడు బొమ్మల విగ్రహం శిథిలం

పట్టించుకోని పాలకవర్గం

మేడిపల్లి,అక్టోబర్ 30 (జనంసాక్షి): జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామ చరిత్రకు ప్రతీకగా నిలిచిన మూడు బొమ్మల విగ్రహ స్తూపం ట్రిప్పర్ ఢీకొనడంతో కూలిపోయే ప్రమాదకర స్థితికి చేరుకుంది. సుమారు 10 రోజుల క్రితం గుర్తుతెలియని ట్రిప్పర్ వాహనం ఢీకొనడంతో విగ్రహం యొక్క కింది భాగం (బేస్ మెంట్) పూర్తిగా దెబ్బతిన్నది. పునాది బలహీనపడి ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ ఘటన జరిగి 10 రోజులు గడుస్తున్నా గ్రామ పాలకవర్గం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ ఎవరి వద్ద ఉంది? అసలు ఆ ట్రిప్పర్ ఎవరిది? ఎలా ఢీకొట్టింది? అనే నిజాలను బహిర్గతం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యుల చేత తక్షణమే విగ్రహ బేస్ మెంట్ ను పునర్నిర్మాణం చేయించి, గ్రామ చారిత్రక కట్టడాన్ని కాపాడాలని గ్రామ పాలకవర్గాన్ని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎల్‌నినో కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

కేసీఆర్ పాలనలోనే రైతులకు భరోసా

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య



సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 30 (జనంసాక్షి) : సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ ఎల్‌నినోతో వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రైతులకు సాగునీరు, రైతుబంధు, రైతుబీమా అందించడంతో పాటు పంటలను కొనుగోలు చేసి అండగా నిలిచారని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కేసీఆర్, కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని సిమెంటు పూతలతో గాకుండా యాదాద్రి తరహాలో శిలలతో నిర్మించాలని, ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ రైతుల నుంచి వరి సాగుపై సెల్ఫ్ డిక్లరేషన్ అడగడం గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయకుండా దిగువకు వృథాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. విమర్శలు మాని రైతులను ఎలా ఆదుకోవాలో ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, న్యాలకొండ రాఘవరెడ్డి, కుంబాల మల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, పలువురు సింగిల్ విండో చైర్మన్లు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

టీజీఎస్ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్లో రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై డ్రైవర్లకు శిక్షణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 జనంసాక్షి:
టీ.జీ.ఎస్. ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్ కాన్ఫరెన్స్ హాల్ లో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ పి. జ్యోతి అధ్యక్షత వహించి, డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు, ప్రమాదాల నివారణ చర్యలు, ప్రయాణికుల పట్ల బాధ్యతాయుతమైన ప్రవర్తన, విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ ఏ.సి.పి మస్తాన్ అలీ, ట్రాఫిక్ సిఐ సురేష్ కుమార్ హాజరై డ్రైవర్లకు విలువైన సూచనలు చేశారు. అలాగే నిజామాబాద్-2 డిపో మేనేజర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ డ్రైవర్లు విధి నిర్వహణ సమయంలో తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.ప్రతి ప్రయాణికుడి ప్రాణం ఎంతో విలువైనదని, సురక్షిత ప్రయాణం కల్పించడం ప్రతి ఆర్టీసీ ఉద్యోగి బాధ్యత అని తెలిపారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థిని

సిరికొండ, అక్టోబర్ 30 జనం సాక్షి:
రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని రెబ్బ హరిప్రియ ఎంపికైంది. నిర్మల్ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2 వరకు నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించనున్న 12వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ అంతర్‌జిల్లా సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2026?27 బాలికల విభాగంలో హరిప్రియ పాల్గొననుంది.జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థిని హరిప్రియకు జ్ఞాపిక అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందించడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించడం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, అనికేత్ పాల్గొన్నారు. హరిప్రియ ఎంపిక పట్ల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

పీఎంశ్రీ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ షూస్ పంపిణీ

భిక్కనూరు అక్టోబర్ 30 (జనంసాక్షి):
భిక్కనూరు మండల కేంద్రంలో గల పీఎం శ్రీ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ఉచిత స్కూల్ షూస్ శుక్రవారం గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఆర్.రాజగంగారెడ్డితో కలిసి పంపిణీ చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ రేఖ సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు ఉచిత షూస్ పంపిణీ చేయడంతో తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గడంతో పాటు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ పెపొందుతా యని, విద్యార్థులు క్రమశిక్షణతో చదవుతు ఉన్నత లక్ష్యాలను సాధిం చాలని ఈసందర్భంగా సూచించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యురాలు, పాఠశాల ఉపాధ్యాయులు రమణయ్య,రవి కిరణ్, మాధవి,శ్వేత,శిరీష, సుధారాణి, మరియు యం.ఆర్.సి సిబ్బంది సంపత్, సత్యం,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

45వ డివిజన్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 జనం సాక్షి:
నగరంలోని 45వ డివిజన్ పరిధిలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వినాయక్ నగర్‌లోని రాణా టవర్స్ కమ్యూనిటీ హాల్ వద్ద, దుర్గామాత ఆలయం సమీపంలోని షాప్ నంబర్ 38 వద్ద డివిజన్ కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ రేషన్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రావడంలో స్మార్ట్ కార్డులు ఉపయోగపడనున్నాయి. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆకాంక్షించారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

ఇందల్వాయి (జనంసాక్షి):
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, రిసెప్షన్ సెంటర్ విధులు, ఎఊఊ సెట్ వినియోగం, ఆయుధాగారం (ఒవశ్రీశ్రీ నీట ంతీఎబ), లాకప్ నిర్వహణ, బ్లూ కోల్ట్స్ సిబ్బంది విధులు మరియు పెట్రోల్ కార్ పనితీరు గురించి వివరించడం జరిగింది.పోలీస్ శాఖ విధులు, ప్రజలకు అందించే సేవలు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఎస్ ఐ సుమలత తెలిపారు.

ఆర్టీసీకి దసరా ధమాకా సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన మేనేజర్

దసరా ప్రత్యేక బస్సుల నిర్వహణలో నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్ కి రూ.1.97 కోట్ల ఆదాయం 1,15,676 మంది ప్రయాణికులకు సురక్షిత ప్రయాణం

నిజాంబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 జనంసాక్షి:
దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీ.జీ.ఎస్. ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్ పరిధిలో ఈ నెల 09 నుండి 26 వరకు ప్రత్యేక బస్సు సర్వీసులను సమర్థవంతంగా నిర్వహించింది. ఈ దసర ప్రత్యేక ఆపరేషన్లో రీజియన్ పరిధిలోని ఆర్మూర్, బాన్సువాడ, బోధన్, కామారెడ్డి, నిజామాబాద్-1, నిజామాబాద్-2 డిపోల ద్వారా మొత్తం 796 బస్సులను నడిపి 1,15,676 మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చారు. ఈ ప్రత్యేక బస్సుల నిర్వహణ ద్వారా మొత్తం రూ.1,97,99,000 (రూ.1.97 కోట్లకు పైగా) ఆదాయం సమకూరింది.ఈ సందర్భంగా దసరా పండుగ ప్రత్యేక ఆపరేషన్ విజయవంతం కావడానికి కృషి చేసిన డిపోమేనేజర్లు, అధికారులు, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది అందరికీ టీజీఎస్ఆర్టీసీ నిజామాబాద్ రీజినల్ మేనేజర్ ఎస్.వి.జి.కృష్ణ మూర్తి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ప్రయాణికులకు మెరుగైన, సురక్షితమైన రవాణా సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

భీంగల్ నూతన కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఛాంబర్ ప్రారంభం

నేటి నుంచి సాక్ష్యాల నమోదు ప్రారంభం

భీంగల్ అక్టోబర్ 30 జనం సాక్షి:
భీంగల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన న్యాయస్థానంలో శుక్రవారం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఒఞఞ) ఛాంబర్‌ను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా న్యాయస్థానంలో న్యాయపరమైన కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయని, నేటి నుంచి కేసులకు సంబంధించి సాక్ష్యాల నమోదు (ఇలతిటవనిఇవ ఖతీనిఇవవటతినిణబ) ప్రారంభం కానున్నాయని తెలియజేశారు.నూతన కోర్టులో సాక్ష్యాల నమోదు ప్రక్రియ ప్రారంభం కావడం భీంగల్ ప్రాంత ప్రజలకు, న్యాయవాదులకు, కక్షిదారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండనుంది. స్థానికంగానే న్యాయపరమైన సేవలు అందుబాటులోకి రావడంతో సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా కానున్నాయి.ఈ కార్యక్రమం నూతన కోర్టు అభివృద్ధిలో మరో ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది.ఈ కార్యక్రమం లో భీంగల్ న్యాయవాదులు జి. చైతన్య, సూర సురేష్, భీంగల్ ఎస్ ఐ తిరుపతి, మోర్తాడ్ ఎస్ ఐ రాము , కోర్టు కానిస్టేబుల్, రమణ – భీంగల్, రాజు, కమ్మరపల్లి, అనిల్ సిరికొండ, హరి మోర్తాడ్ ఎర్గట్ల సురేష్ పాల్గొన్నారు.

ఎన్ హెచ్ ఎం సిబ్బందికి ఐ ఎఫ్ టి యు సంఘీభావం

జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 జనంసాక్షి:
నిజామాబాద్ నగరంలోని ఎన్ హెచ్ ఎం సిబ్బంది ధర్నా చౌక్ లో గత 18 రోజుల నుంచి వాళ్ల డిమాండ్ల సాధన కోసం ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ ధర్నాకు ఐఎఫ్టియు జిల్లా కమిటీ ధర్నా శిబిరానికి వెళ్లి తమ సంఘీభావం తెలిపారు. అనంతరం ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమన్న మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఈ ఉద్యమానికి మేము సంపూర్ణ మద్దతునిస్తున్నా మన్నారు.ఈ పాలకులు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వడం మానేసి కేవలం కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పేరుతో ఉద్యోగుల,కార్మికుల శ్రమను దోచుకుంటున్నార న్నారు.1975 లో కాంట్రాక్టు నిర్మూలన చట్టం తీసుకొచ్చినప్పటికీ నేడు మోడీ సర్కారు అన్ని చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు ,తీసుకొచ్చి కార్మిక హక్కులను, ఉద్యోగుల హక్కులను కాలరాయడానికి పూనుకున్నది. మీరంతా ఐక్యంగా పోరాడుతున్నందుకు భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా కమిటీ మిమ్మల్ని అభినందిస్తున్న దని అన్నారు. ఈ పోరాటంలో తాము ఎల్లవేళలా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ, ఐఎఫ్టియు నగర అధ్యక్షులు డి మల్లికార్జున్, తెలంగాణ ప్రగతిశీల హమాలి ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం శివకుమార్, తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జోనల్ క్రికెట్ పోటీల్లో సిద్ధార్థ విద్యార్థికి స్వర్ణ పతకం

చొప్పదండి, అక్టోబర్ 30 (జనం సాక్షి):

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని మౌఖిఖ రామగుండం మహాత్మా గాంధీ స్టేడియంలో జరిగిన జోనల్ స్థాయిలో క్రికెట్ పోటీల లో కరీంనగర్ జిల్లా జట్టు తరఫున చొప్పదండి సిద్ధార్థ స్కూల్ విద్యార్థి జ. మృధుల్ ఆడి తన అత్యుత్తమ ప్రతిభను కనబరిచి క్రికెట్ క్రీడారంగంలో జోనల్ స్థాయిలో స్వర్ణ పతకాన్ని సాధించి అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో జరిగే క్రికెట్ పోటీలకు అర్హత సాధించినట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ విద్యార్థిని ప్రశంసించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా నిరంతరంగా కృషి చేస్తే ఎంతటి విజయానైనా సాధించవచ్చునని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని తెలియజేశారు. జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన మృదల్ ను స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు మరియు తదితరులు విద్యార్థిని అభినందిచారు.

దుద్దిళ్ళ శ్రీనుబాబు పరామర్శలు

కమాన్ పూర్, అక్టోబర్ 30, (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు శుక్రవారం పర్యటించారు. ఇందులో భాగంగా ఇటీవల మరణించిన ఎరుకల సత్యనారాయణ, చెన్నోజు శ్రీనివాస్, చెప్పాల దేవేందర్, గుర్రాల రాజమ్మ, పోలుదాసరి పోచాలు, ఆకుల సుగుణమ్మ కుటుంబాలను శ్రీనుబాబు పరామర్శించారు. అలాగే అనారోగ్యాలతో బాధపడుతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగపల్లి ఎర్రయ్యతో పాటు అనారోగ్యాలతో బాధపడుతున్న పర్ష శ్రీనివాస్, తొగరి దేవేందర్ లను శ్రీనుబాబు పరామర్శించారు. శ్రీను బాబు వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్, పేరపల్లి గ్రామ సర్పంచ్ బొంగొని సదయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, కమాన్ పూర్, రొంపికుంట సర్పంచ్ లు రంగు సత్యనారాయణ, గుమ్మడి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గాండ్ల మోహన్, ఇనగంటి రామారావు, కటకం రవీందర్, ఉప సర్పంచ్ లు రఫిక్ సోహెల్, గడ్డం రాజ మహేందర్ తో పాటు అధిక సంఖ్యలో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలల భద్రతకు చట్టాలపై అవగాహనే రక్షణ కవచం

హుజూరాబాద్, అక్టోబర్ 30 (జనం సాక్షి):

బాలలపై జరిగే లైంగిక వేధింపులను అరికట్టడంతో పాటు, వారి హక్కులకు చట్టపరమైన రక్షణ కల్పించేందుకు విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుల్లో సీనియర్ సివిల్ జడ్జ్ పి.బి కిరణ్ కుమార్ హుజూరాబాద్ చట్టం పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోక్సో చట్టం ప్రాముఖ్యతను వివరిస్తూ, మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాలను, అసభ్య ప్రవర్తనను గుర్తించే విధానాలను విద్యార్థులకు వివరించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, లైంగిక వేధింపులకు పాల్పడినా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడటం చట్టరీత్యా శిక్షార్హమని, ఇలాంటి ఘటనలను దాచిపెట్టకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి తన హక్కులను తెలుసుకోవడంతో పాటు వ్యక్తిగత భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్‌లో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని తెలిపారు. బాలలపై లైంగిక నేరాలను నిరోధించేందుకు, బాధిత బాలబాలికలకు చట్టపరమైన రక్షణ కల్పించేందుకు పోక్సో చట్టం అమలులో ఉందని వివరించారు. పిల్లల భద్రత కేవలం తల్లిదండ్రుల బాధ్యత మాత్రమే కాదని, పాఠశాలలు, ఉపాధ్యాయులు, సమాజం కూడా సమష్టిగా బాధ్యత తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు, చట్టాలపై అవగాహన పెంపొందించడం ద్వారా బాలల హక్కులను సమర్థవంతంగా పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భిక్కనూరులో ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు భూమి పూజ

భిక్కనూరు అక్టోబర్ 30 (జనం సాక్షి):

భిక్కనూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి లబ్ధిదారుల నూతనగృహ నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంటి కలను సహకారం చేసేందుకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇంటి నిర్మాణ పనులు త్వరగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, నర్సూల రామచంద్రం, నీల అంజయ్య,లింగాల రాజబాబు గౌడ్, గంగల భూమయ్య, ఆలయ కమిటీ చైర్మన్ లింబాద్రి, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమనపల్లి మాజీ ఎంపీటీసీ రాంబాయి మృతి.. నివాళులు అర్పించిన నాయకులు

మంథని, అక్టోబర్ 31, (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా మంథని మండలం సోమనపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మండపు రాంబాయి శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ. అనంతరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ స్వరూప్ రెడ్డి, సెగ్గం రాజేష్, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, రాముడుగు మారుతీరావు, మాజీ కాళేశ్వరం డైరెక్టర్, మాజీ సర్పంచ్ బాపు తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

15 మంది పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

మల్యాల అక్టోబర్ 30 (జనం సాక్షి)

మల్యాల మండలంలో 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న పేద విద్యార్థులకు రూ. 4వేల నుండి రూ. 5వేల వరకు ఆర్థిక సహాయాన్ని 15 మంది విద్యార్థులకు శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (జగిత్యాల బ్రాంచ్) ఆధ్వర్యంలో సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కార్యక్రమంలో భాగంగా అందజేశారు. కార్యక్రమంలో మంచిర్యాల ఆర్బీహెచ్ రమేష్,ఆర్టీఎల్ రాము, జగిత్యాల బీఎం చిరంజీవి,సీఎం కుమార్ తదితరులు పాల్గొని విద్యార్థులకు చెక్కులను అందజేశారు.

నవంబర్ 2లోగా మట్టి రోడ్డు పనులు పూర్తి చేయాలి

డిగ్రీ విద్యార్థుల పరీక్షల దృష్ట్యా బీజేపీ వినతి.. లేదంటే ఆందోళన

గంభీరావుపేట, అక్టోబర్ 30, జనం సాక్షి:

గంభీరావుపేట?లింగన్నపేట మధ్య అసంపూర్తిగా ఉన్న హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులతో ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను పరిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేశ్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కోడె రమేశ్ మాట్లాడుతూ.. నవంబర్ 3 నుంచి డిగ్రీ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో నవంబర్ 2లోగా మట్టి రోడ్డు పనులు పూర్తి చేసి, విద్యార్థులు, రైతులు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు నర్సింలు, సర్వోత్తమ్, శ్రీనివాస్ చారి, దేవేందర్ యాదవ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల నుండి రక్షణ కల్పించాలి:బి. నాగమణి

బోధన్, అక్టోబర్ 30 (జనంసాక్షి) :

నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను ఉంది దాడుల నుండి రక్షణ కల్పించాలని ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు బి నాగమణి డిమాండ్ చేశారు. శుక్రవారం బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో బి నాగమణి మాట్లాడుతూ, మహిళలకు ఈరోజు ఇంటి నుండి బయటకు వెళ్లి మళ్లీ ఇంటికి వచ్చేవరకు రక్షణ లేనటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. చదివే పిల్లలు మొదలుకొని పనిచేసే వారి వరకు చదివే పిల్లలకు స్కూళ్లలో కళాశాలలో మగ పిల్లలతో ఉద్యోగాలు చేసే మహిళలకు పని ప్రదేశాలలో వేధింపులకు అఘాయిత్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మహిళలు కూడా అన్ని విధాల జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ ఆకతాయిల నుండి పోగరుబోతుల నుండి ఇబ్బందులు తప్పడం లేదని అటువంటి వారి నుండి ప్రభుత్వాలు రక్షణ కల్పించి చట్టపరమైన కఠినమైన చర్యలను తీసుకోవాలని అదేవిధంగా సమాజంలో అన్ని విధాలుగా మహిళలపై రక్షణ కల్పించే అవగాహన

చర్యలను చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సరూప, రేణుక, దేవకి, రుక్మాబాయి,సరోజ తో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణాలకు మున్సిపల్ అనుమతులు తప్పనిసరి

భీంగల్ అక్టోబర్ 30 జనం సాక్షి:నూతన భవన నిర్మాణాలకు మున్సిపల్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తహసీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎన్ఫోర్స్మెంట్ టీం సమావేశం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఎన్ఫోర్స్మెంట్ టీం ఆధ్వర్యంలో పట్టణంలో నిర్మిస్తున్న అనధికార కట్టడాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ టీం హెడ్ తాసిల్దార్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు, కొత్త ఇంటి నిర్మాణం చేయదలచిన వారు మున్సిపల్ అనుమతి తీసుకున్న తర్వాత నిర్మాణాలు చేపట్టాలని లేని సందర్భంలో తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ఈ ఇన్స్పెక్షన్ లో తాసిల్దార్ , మున్సిపల్ కమిషనర్ , టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ , ఆర్ ఈ బి ఏ ఇ, ఫైర్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్‌కి భూమి పూజ

భీంగల్ అక్టోబర్ 30 జనం సాక్షి:భీంగల్ మండలం పురాణిపేట గ్రామంలో వి బి జి రామ్ జి పథకంలో బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ కి ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ భూమి పూజ చేశారు. అనంతరం అటవీ ప్రాంతంలో నిర్మిస్తున్న నీటి సంరక్షణ పాండ్ పనులను పరిశీలించి నాణ్యతతో పనులు చేయాలని కూలీలను కోరారు. బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ తో పూర్తిగా డ్రై అయిన తిరిగి నీటి నిల్వ ఉండే విధంగా ఉపయోగపడుతుందని ఎంపీడీవో తెలిపారు. గ్రామంలో నిర్వహిస్తున్న నర్సరీ పరిశీలించి ఈ సంవత్సరం 5000 మొక్కలను కొత్తగా పెంచాలని ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు పెంచాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమ, ఏ ఈ మిషన్ భగీరథ అమూల్యఏపీవో నర్సయ్య, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్ ,మేట్ ,కూలీలు పాల్గొన్నారు.

ఎల్‌నినో ముప్పు.. ఆరుతడి పంటల వైపు రైతులు దృష్టి సారించాలి

సిరికొండ అక్టోబర్ 30 జనం సాక్షి :సిరికొండ: ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గి, విద్యుత్ కొరత ఏర్పడే అవకాశాలున్నందున రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయ అధికారులు సూచించారు. శుక్రవారం పెద్దవాల్గోట్ గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శనగ, మినుము, కుసుమ, పొద్దుతిరుగుడు, జొన్న, కూరగాయల వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, ఉప సర్పంచ్ రాములు, ఏఓ నర్సయ్య, ఏఈఓ మోహన్, రైతులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు

పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది :టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (జనం సాక్షి)పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా సారంపల్లి గ్రామంలోని 6వ వార్డులో సంగిశెట్టి అంజవ్వ--రాజయ్య దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు నూతన వస్త్రాలు, వంట సామగ్రిని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్లు కీలకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన అంజవ్వ--రాజయ్య కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిళ్ల అంజన్న, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, డీసీసీ ఉపాధ్యక్షుడు సబ్బాని కృష్ణహరి, పంపరి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు జమీల్, రవీందర్ గౌడ్, చాట్ల వంశీ, యువజన నాయకులు బండారి శ్రీకాంత్, మున్ను, ఆబిద్, రాహుల్, హైమద్, నవీన్, పండు శ్రీకాంత్, శశి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఆరుతడి పంటల సాగు చేపట్టాలి

పెద్ద వాల్గోట్‌లో రైతులకు అవగాహన సదస్సు

సిరికొండ, అక్టోబర్ 30 జనం సాక్షి: ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో భూగర్భ జలమట్టాలు తగ్గడంతో పాటు విద్యుత్ కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నందున రైతులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. సిరికొండ మండలంలోని పెద్ద వాల్గోట్ గ్రామంలో ఎల్‌నినో ప్రభావం, నీటి పొదుపు, ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు. శనగలు, మినుములు, కుసుమ, పొద్దుతిరుగుడు, జొన్నలు, కూరగాయలు వంటి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఆరుతడి పంటల సాగుతో నీటి వనరులపై ఒత్తిడి తగ్గడమే కాకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, ఉపసర్పంచ్ తలకట్ల రాము, మండల వ్యవసాయ అధికారి నర్సయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి మోహన్‌తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

సైబర్ నేరాలు, బాలల భద్రతపై పోలీసుల అవగాహన

సిరికొండ, అక్టోబర్ 30 జనం సాక్షి: విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు, విధులు, బాధ్యతలపై ప్రత్యక్ష అవగాహన కల్పించడంతో పాటు చట్టాల పట్ల గౌరవం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు సిరికొండ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామన్, సిరికొండ ఎస్సై రామకృష్ణ హాజరై విద్యార్థులకు పోలీస్ శాఖ విధులు, బాధ్యతలు, ప్రజల రక్షణ కోసం చేపట్టే చర్యలను వివరించారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను విద్యార్థులకు చూపిస్తూ ఫిర్యాదుల స్వీకరణ, ఎఫ్ఐఆర్ నమోదు, నేరాల దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, కేసుల రికార్డుల నిర్వహణ విధానాలను తెలియజేశారు. పోలీస్ శాఖలో వినియోగించే వైర్‌లెస్ వ్యవస్థ, కంప్యూటర్లు, సీసీ కెమెరాలు, పోలీస్ వాహనాలు, ఇతర సాంకేతిక పరికరాల పనితీరును ప్రత్యక్షంగా వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలిప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, ఓటీపీ మోసాలు, అనుమానాస్పద లింకులు, సోషల్ మీడియా వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. బాలల భద్రతపై అవగాహనగుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలలపై వేధింపులు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. మహిళలు, బాలికలను గౌరవించాలని, వేధింపులకు గురైతే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలిరోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చెడు అలవాట్లకు లోనుకాకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం 112కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. మంచి పౌరులుగా ఎదగాలి: సీఐ రామన్విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని సీఐ రామన్ సూచించారు. చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకుంటే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగవచ్చని తెలిపారు. పోలీసులంటే భయం కాదు.. భరోసా: ఎస్సై రామకృష్ణపోలీస్ స్టేషన్ అంటే కేవలం నేరాలు జరిగినప్పుడు మాత్రమే వెళ్లే ప్రదేశం కాదని, ప్రజల రక్షణ, భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే వ్యవస్థ అని ఎస్సై రామకృష్ణ వివరించారు. విద్యార్థుల్లో పోలీసుల పట్ల ఉన్న భయాన్ని తొలగించి, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం లక్ష్యమన్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు పోలీసు అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకోగా, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.